కరీంనగర్ వార్త
సోమవారం 5, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు

## రాజన్న సేవలో తెలంగాణ ముఖ్య సమాచార కమిషనర్ బుద్ద మురళి



16వ పేజీలో...



# గురుదేవోభవ

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** నవ నాగరిక సమాజంలో ఆయనో సాధారణ మనిషి.. ఆదియుగం నుంచి ఆధునిక శకం వరకు ఆయనే రుషి.. జాతి జీవన వికాస మార్గదర్శకుడతడు.. సమాజ దేవాలయానికి సిసలైన పురోహితుడు.. అతడే ఉపాధ్యాయుడు.. సృష్టి స్థితి లయల నిర్దేశకుడు.. ఈరోజు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని దేశమంతా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటోంది. దేశ సంస్కృతిలో గురువుకి చాలా గొప్ప స్థానముంది.. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు.. తల్లిదండ్రుల తర్వాత గురువుని అంతగా కీర్తించారు. గురువు అనే పదానికి ప్రత్యేకమైన అర్థముంది. "గు" అంటే చీకటి, "రు" అంటే తొలగించు అని అర్థం. అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. పుట్టినప్పటి నుంచి జీవితంలో ప్రతి దశలోనూ ఉపాధ్యాయుడి పాత్ర ఎంతైనా ఉంది.. "అ..ఆ" నుంచి ఆర్కుట్ వరకు భయభక్తుల నుంచి బ్లాగుల వరకు ఉన్న ఈ ప్రస్థానంలో ప్రతి అడుగు చేయి పట్టుకుని నడిపించేది గురువులే.. పాఠశాల లేని పల్లెటూరైనా ఉండొచ్చేమోగానీ ఉపాధ్యాయుడు లేని ఊరు మాత్రం ఉండకూడదు.



**అజ్ఞానం అనే చీకటిని తొలగించేది గురువు**

**నేడు ఉపాధ్యాయ దినోత్సవం**

# గోదావరిఖనిలో జాబ్‌ల వేలం

2 లో..

- ఆర్ఎఫ్‌సిఎల్‌లో రూ.6 నుంచి 12లక్షలు
- ప్రభుత్వ ఆసుపత్రి స్వీపర్ రూ.2లక్షలు
- సింగరేణి ఓసిపి 5లో కాంట్రాక్టు డ్రైవర్ రూ.50వేల నుంచి లక్ష
- మెడికల్ కాలేజీలో అవుట్ సోర్సింగ్ రూ.1 నుంచి 3లక్షలు
- బల్దియాలో అవుట్ సోర్సింగ్ జాబ్‌కు రూ.3లక్షలు





2వపేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మనం చూడవచ్చు కానీ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జాబ్‌లకు వేలం అర్హతలు కాకుండా కాసులకు ప్రాధాన్యతతో ఇక్కడ ఉద్యోగాలు లభిస్తున్నాయి. అసలు ఒక విషయం చెప్పాలంటే ముందు ఉద్యోగాల కోసం ఆయా ఉద్యోగాలకు ఎంత వసూలు చేస్తామనే అంశాలను ఖరారు చేసుకొని ముందు డబ్బుల వసూళ్లతోపాటు ఉద్యోగాల జాబితా బయటకు వస్తుంది.

## రెండు డివిజన్‌లలో అంగన్‌వాడీ సెంటర్లు మంజూరు చేయండి

**- మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



16వ పేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 4, 17వ డివిజన్లలోని అంగన్‌వాడీ సెంటర్‌లు మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను కోరారు.

## జోరుగా అక్రమ రేషన్ బియ్యం దందా

**- రేషన్ బియ్యం దందాలో మైనర్లు**



8 లో..

# గురుదేవోభవ

మొదటి పేజీ తరువాయి

బ్రతుకుదెరువు చూపించేది గురువే.. ఉపాధ్యాయుడంటే పాఠశాలలో ఉద్యోగ భాద్యతలు నిర్వహించే వ్యక్తే కానక్కర్లేదు.. బ్రతుకుదెరువు కోసం పాఠాలు చెప్పుకునే ప్రతి వ్యక్తీ ఉపాధ్యాయుడే, బ్రతుకు మార్గాన్ని పాఠశాల నుంచి చూపించే ఉద్యోగస్తుడూ ఉపాధ్యాయుడే.. ఉపాధ్యాయుడి స్థానం అత్యుత్తమమైనది. అనిర్వచనీయమైనది. ప్రాచీన కాలంలో గురుకులాలు ఉండేవి.. గురువుకి గురుసేవ చేస్తూ విద్యాభ్యాసం సాగించేవారు.. శ్రీకృష్ణుడు , శ్రీరాముడు లాంటి వాళ్లు కూడా గురువులకి సేవ చేసి చదువుకున్నవారే. ఇప్పుడు విద్యావిదానం చాలా మారిపోయింది. అయినప్పటికీ గురువుల పాత్ర ఏమీ తగ్గలేదు. మరింత ఎక్కువైందనే చెప్పుకోవచ్చు. అంతకుముందు అయిదేళ్ల వయసులో బడిలో చేర్పిస్తే ఇప్పుడు రెండేళ్లు, మూడేళ్లకో చేరుస్తున్నారు.

**వేదాలలోనూ గురువుకే అగ్రతాంబూలం..** ఒక డాక్టర్ మరో డాక్టర్ని తయారు చేస్తాడేమో కానీ కేవలం ఒక టీచర్ మాత్రమే ఎంతో మంది డాక్టర్లను, మరెంతో మంది ఇంజనీర్లను, తనలాంటి టీచర్లను తయారు చేయగలడు.. అందుకేనేమో వేదాలలో గురువుకి దేవుడి కన్నా అగ్రతాంబూలం ఇచ్చారు. గురు బ్రహ్మ: , గురు విష్ణు: గురు దేవో మహేశ్వర: గురు సాక్షాత్ పరబ్రహ్మ: తస్మైశ్రీ గురువే నమ: అసలు ఈ ఉపాధ్యాయ దినోత్సవం ఎలా మొదలయ్యింది అనేదానికి ఒక చిన్న కథ ఉంది.. సర్వేపల్లి జీవించి ఉన్న సమయంలో కొంతమంది విధ్యార్థులు, స్నేహితులు కలిసి ఆయన పుట్టినరోజుని వేడుకగా చేద్దామని అంటే దానికి ఆయన నా పుట్టిరోజు కంటే కూడా దాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా చేస్తే సంతోషిస్తాను అని అన్నారట.. దాంతో ఈ గురుపూజ్యోత్సవం సెప్టెంబర్ 5న మొదలయ్యింది.

**బ్రతుకు కొరకు బడిపంతులు..** ఒకప్పుడు బ్రతకలేక బడిపంతులు అనిపించుకున్న వృత్తి నేడు బ్రతుకు కొరకు బడి పంతులు అని వేనోళ్ల కీర్తించబడుతుందంటే అందుకు కారణం సంఘ నిర్మాణంలో ఉపాధ్యాయుడు నిర్వర్తించిన పాత్ర తప్ప మరోటి కాదు. అందుకే ఎంత ధనవంతులైనా గొప్పవారైనా గురువులకి శిరస్సు వంచి నమస్కారం చేస్తారు.. అందరి ఉన్నతికి పాటుపడి వివిధ స్థాయిల్లోకి చేర్చిన గురువులని ఈ ఉపాధ్యాయ దినోత్సవం సంధర్బంగా స్మరించుకుందాం.. మరొక్కసారి గురువులందరికీ గురుపూజ్యోత్సవ శుభాకాంక్షలు.

## ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

**ప్రభుత్వ ఉపాధ్యాయులు 39, ప్రైవేట్ టీచర్లు 17**

**56 మంది జాబితాను విడుదల చేసిన విద్యాశాఖ**

**నేడు మంత్రి గంగుల చేతుల మీదుగా సత్కారం**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను జిల్లా విద్యాశాఖ ఆదివారం విడుదల చేసింది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు వారు చేసి సేవల ఆధారంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనవాయితీ.. దీంతో 2022 సంవత్సరానికి గాను 39 మంది ప్రభుత్వ, 17 మంది ప్రైవేట్ ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు తెలిపారు. ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్ర బిసి పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సన్మానించనున్నట్లు తెలిపారు..

**స్కూల్ అసిస్టెంట్ విభాగంలో..:** పి.సంతోష్‌కుమార్ (జడ్పీ హెచ్ఎస్ పచ్చునూర్), బి.మల్లయ్య (జిహెచ్ఎస్, కరీంనగర్), సిహెచ్ మల్లిఖార్జున్ (జడ్పీహెచ్ఎస్ మన్నెంపల్లి), డి.సంధ్య, డి వసుంధర (జడ్పీహెచ్ఎస్ జంగపల్లి), దుర్దన కౌసర్( జిహెచ్ఎస్ కరీంనగర్), ఆర్ మల్లింత శాస్త్రి (జడ్పీహెచ్ఎస్ నవాబ్‌పేట), ఎస్.రఘుపతి రెడ్డి (జడ్పీ హెచ్ఎస్, ఇందుర్తి), బి.రమేష్ (జడ్పీ హెచ్ఎస్, చిగురుమామిడి), కె.సమత (జడ్పీహెచ్ఎస్ చొప్పదండి), బి.తిరుపతి (జడ్పీహెచ్ఎస్, జంగపల్లి), ఎ.కుమారస్వామి (జడ్పీహెచ్ఎస్ ముడిమాణిక్యం), ఎ.మోహన్‌రెడ్డి (జడ్పీహెచ్ఎస్ గుండి), జె.తిరుపతిరావు (జడ్పీహెచ్ఎస్ గంగాధర), ఎం.కుమార్ (జడ్పీహెచ్ఎస్, వీణవంక), ఎం.సదానందం, ఎం.సదానందచారి (జడ్పీహెచ్ఎస్, కోరపల్లి), ఎస్.మానస (జడ్పీహెచ్ఎస్, చొప్పదండి).

**ప్రధానోపాధ్యాయుల విభాగంలో..: జి.జ్యోతి (ఎంపిపిఎస్, దుర్శేడ్).**

**పండిట్‌ల విభాగంలో..:** జి.పుష్పలత (జడ్పీహెచ్ఎస్, ఒద్యారం), ఎస్డీ సలావుద్దీన్ (జడ్పీహెచ్ఎస్ దేశ్‌రాజ్‌పల్లి), కె.శ్రీనివాస్ జియ్యంగర్ (జడ్పీహెచ్ఎస్, పోలంపల్లి), కె.మల్లయ్య (జడ్పీహెచ్ఎస్ ఇల్లంతకుంట)..

**ఎస్జీటీ విభాగంలో..:** జె.రమ్య (ఎంపిపిఎస్ మానకొండూర్), పి.భాగ్యలక్ష్మి (ఎంపిపిఎస్, మొగ్దుంపూర్), అంతుల్ సలేహా సిద్దిఖీ (జీపిఎస్ అశోక్‌నగర్), లింగారెడ్డి (ఎంపిపిఎస్ ఉల్లంపల్లి), పి.వినోద (ఎంపియూపిఎస్, గునుకులకొండాపూర్), సిహెచ్ వెంకటనర్సింహారెడ్డి (యూపిఎస్ మైలారం), కె.శ్రీలత (పిఎస్,కొత్తపెల్లి), వై.రమాదేవి (ఎంపిపిఎస్, పందికుంటపల్లి), ఎంఎ గౌస్‌ఖాన్ (ఎంపిపిఎస్ రెడ్డిరామయ్యపల్లి), జి.శారద (ఎంపిపిఎస్ గొల్లపల్లి), సునీత (ఎంపిపిఎస్ గుడ్లపల్లి), సిహెచ్ ప్రవీణ్‌కుమార్ (ఎంపిపిఎస్ రాయికల్), కె.భాగ్యరేఖ (ఎంపిపిఎస్ సింగాపూర్), జె.రామస్వామి (ఎంపిపిఎస్ ఇల్లందకుంట).

**పిఈటీల విభాగంలో..:** బి.శ్రీలక్ష్మి (జడ్పీహెచ్ఎస్ మన్నెంపల్లి), టి.హరికిషన్ (జడ్పీహెచ్ఎస్ కన్నాపూర్).

**ప్రైవేట్ ఉపాధ్యాయులు..:** సిలివేరి మహేందర్ (మానేర్‌స్కూల్, కరీంనగర్), ఆర్.శ్రీనివాస్ (శ్రీసరస్వతి విద్యాలయం గంగిపెల్లి), సిహెచ్ సంపత్‌రెడ్డి (చైతన్య విద్యానికేతన్ చల్లూరు), జి.రవి (ఆకాస్ పబ్లిక్ స్కూల్ చొప్పదండి), సిహెచ్ వీరనర్సయ్య (సురభి కాన్వెంట్ స్కూల్, గంగాధర), కెలిస్సి విన్సెంట్ (కేరరల స్కూల్, హుజురాబాద్), ఎం.వేణుగోపాల్‌రావు (న్యూ కాకతీయ, హుజురాబాద్), జి.రఘుపతిరెడ్డి (న్యూభారతి హైస్కూల్, జమ్మికుంట), జి.శశాంక్‌రెడ్డి (ఫండస్ స్కూల్, కరీంనగర్), జి.రాజశేఖర్ (గీతాంజలి, రుద్రారం), ఆర్.అంజయ్య (నేచర్ స్కూల్, కొత్తపల్లి), జి.రాజశేఖర్‌రెడ్డి (వాల్మీకి స్కూల్, కరీంనగర్), లలిత్ మోహన్ సాహూ (పారమిత స్కూల్, కరీంనగర్), జి.కమలాకర్ (విధ్యాధరి స్కూల్, కరీంనగర్), వి.రాజేశ్వర్ (స్లేట్ స్కూల్, కరీంనగర్), మిథున్ జై మిస్రా (వివేకానంద స్కూల్, కరీంనగర్), జి.పద్మజ (రిషి స్కూల్, కరీంనగర్)

# గోదావరిఖనిలో జాబ్‌ల వేలం

మొదటి పేజీ తరువాయి

ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఉద్యోగాల విషయం రామగుండం పారిశ్రామిక ప్రాంతం కంటే ముందుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులకు తెలుస్తుంది. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. ఎందుకంటే ఇటీవల ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలంలోని అంబాలపూర్ గ్రామానికి చెందిన యువకుడు కావడం గమనార్హం. ఆర్ఎఫ్‌సిఎల్‌లోని ఉద్యోగాల విషయంలో కూడా 4 నుంచి 5 వందల మంది నిరుద్యోగులు దొరకక కాదు అంత దూరం నుంచి ఉద్యోగాల కోసం వచ్చింది. దూర ప్రాంతాలకు చెందిన వారైతే అడిగినంత డబ్బులు కూడ రాబట్టుకోవచ్చు. ఇక పరిసర ప్రాంతాలకు చెందిన వారు అయితే దళారులకు సులభంగా ఉంటుంది. ఆర్ఎఫ్‌సిఎల్‌కు కావాల్సిన ఐదు వందల మంది కార్మికులు ఒకే రోజు దొరుకుతారు. ఇందులో 120 మంది పాత హమాలీ కార్మికులు ఉన్నారు. ఇక మిగిలిన 330 మంది గోదావరిఖని, ఆర్ఎఫ్‌సిఎల్ పరిసర ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు తెలియకుండా అత్యధిక మందిని ఇవి పర్మినెంట్ ఉద్యోగాలని, ఈ ఉద్యోగం వల్ల కంపెనీ క్వార్టర్ లభిస్తుందని, పిఎఫ్ ఉంటుందని యువకులను చాలా సులభంగా మోసం చేశారు. అందుకు వీరంతా లోకల్ కిందకి వస్తారని వాధించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పడిన పరిశ్రమలలో స్థానిక ప్రాంతీయులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు అది కూడా ఇక్కడ ఉన్న వాటితోపాటుగా కొంత మంది వీరి బంధువులు వచ్చేవారు. ఇప్పుడు దూరం వారు వచ్చి మీ దగ్గర పలాన కంపనెనీలో పలాన ఉద్యోగం ఇంత చెల్లిస్తే మరుసటి రోజు నుంచి ఉద్యోగంలో చేరే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆర్ఎఫ్‌సిఎల్‌తోపాటు గవర్నమెంట్ ఆసుపత్రిలో స్వీపర్ నౌకరీకి ఇంతా అని, ఇక ఓపెన్ కాస్ట్‌లో డ్రైవర్ అయితే ఇంత, మజ్దూర్ అయితే ఇంత, ఇక రామగుండం బల్దియాలో అయితే అవుట్ సోర్సింగ్ ఇంత అని ఉద్యోగాల వేలం బహిరంగంగా జరుగుతుంది. ఇంత బహిరంగంగా ఉద్యోగాల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న ఏ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు. ఇక బాధ్యతలు గల ప్రజాప్రతినిధులు అయితే ఈ విషయమే తెలియనట్లు నటించడం గమనార్హం. ఇక ఏ విధమైన అధికారి కూడా కంటికి కనిపించనట్లు వ్యవహరించడం బాధాకరమని మరికొందరు భావిస్తున్నారు.




## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టి పేరుతో పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయి

**బిజెపికి మత రాజకీయాలు తప్ప సామాన్య ప్రజలకు న్యాయం చేయట్లేదు**

**జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న జిఎస్టీ మూలంగా పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి పేర్కొన్నారు. అధిక ధరలకు నిరసనగా జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ ఆద్వర్యంలో స్థానిక ఇందిరభవన్ నుండి బయలుదేరి తహశీల్ చౌరస్తా వద్ద విభిన్నమైన రీతిలో కూరగాయల దండలు వేసుకొని నిరసన కార్యక్రమం,రాస్తారోకో చేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్టీ పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్నారంటు,గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడి ఎత్తివేసి మధ్య తరగతి కుటుంబాలకు ఆవేదనకు గురిచేస్తున్నారని,2014 సంవత్సరంలో రూ.435 ఉన్న సిలిండర్‌ను ఇప్పుడు ఏకంగా రూ.1150 చేసి పేద ప్రజలను మనోవేదనకు గురిచేస్తున్నారని, నిత్యావసర వస్తువులైన కూరగాయలు, పప్పులు, వంటనూనె, చింతపండు, టిపొడర్,పిండి,అటుకులు,ఉప్పు,ఆఖరుకు పసిపిల్లలు తాగే పాల పైన కూడా జిఎస్టీ వేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుపడాలి.జిఎస్టీ పేరుతో ప్రతి పేదవాణ్ణి ఇంకా పేదరికంలోనే నెట్టెందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు.బిజెపి ప్రభుత్వానికి మత రాజకీయాలు తప్ప సామాన్య ప్రజలకు న్యాయం చేయట్లేదని ఎద్దేవా చేశారు.అటు కేంద్ర ప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులను అమ్ముకొని ఈ దేశాన్ని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కూడా ఆ ఫలాలు పేద ప్రజలకు అందుతున్నాయని,కాంగ్రెస్ పార్టీ ఆనాడైనా ఈనాడైనా పేద ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటుందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అప్పులు పుట్టబోయే ప్రతి బిడ్డమీద చెరో లక్ష రూపాయలు అప్పు ఉందని మండిపడ్డారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పులి సునీత,బింగి సుమ,చిట్ల లత,ఆకరపు రూప,నాగిరెడ్డి,రజిత,సామ సుజాత,కుర్మ లత,కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎస్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రుల వేడుకల సందర్భంగా ఆదివారం ఆదర్శ యూత్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి పాల్గొన్నారు.

**జగన్నాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..** బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డిస్వగ్రామం రేచపల్లి గ్రామంలోని శ్రీ భూనీళా గోదా సమేత శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,బిజెపి యువ నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు

**మెట్‌పల్లి అర్బన్ / మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో, గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వెండి వినాయక విగ్రహానికి మధునాభిషేకం, లక్ష్మి గణపతి హోవనము, ఆష్టోత్తర పుష్పార్చనలను పురోహితులు వేదమంత్రోచ్చరణాల మధ్య జరిపారు. అనంతరం గజవాడ గంగాధర్ పుట్టినరోజును పురస్కరించుకుని వినాయకుడికి లడ్డు ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. అలాగే మంగళహరతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, రాత్రి సాముహిక మంగళహరతి, మంత్రపుష్పం, ఉంజల సేవ, తీర్థ ప్రసాద కార్యక్రమాన్ని పురోహితులు మారుతిశర్మ,



మోహన్‌శర్మ, ఆరుణ్‌శాస్త్రి, రవీంధర్‌శాస్త్రిలు పూజ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంఘ అధ్యక్షుడు కోట సుమన్, సభ్యులు ముక్క సుమన్, ర్యాగల శ్రీను, ఎలగందుల అజయ్, యంసాని రాజేంధర్, బండారి మారుతి, చిలమంతుల శివ, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా అన్నదాన కార్యక్రమాలు...**

వినాయక నవరాత్రులను పురస్కరించకుని పట్టణంలోని గంగాపుత్ర, బెస్త సంఘాల ఆధ్వర్యంలో గణపతి మండపాల వద్ద ఆదివారం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పారిపెల్లి గంగాధర్ తన తల్లి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాతగా వ్యవహరించారు. అలాగే పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని వినాయక మండపం వద్ద సుభాష్‌యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా మండపాల వద్ద భక్తులు ఆధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బెస్త సంఘ అధ్యక్షుడు పారిపెల్లి కిషన్, సభ్యులు మాన్కల చిన్నయ్య, పర్రి శంకర్, మన్కాల పోచయ్య, సురేష్, పారిపెల్లి శంకర్, గంగాధర్, సుభాష్‌యూత్ సభ్యులు జెట్టి రూపేష్, రఘువీర్‌గౌడ్, బొడ్ల ఆనంద్, కొయ్యల లక్ష్మణ్, సతీస్, మహేష్, తిలక్, పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం ప్రతి ఆదివారం 10.10 గం.లకు మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సానిటరి ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో పట్టణంలోని 15వ వార్డులో కౌన్సిలరు పిప్పెర లలిత ఆధ్వర్యంలో టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణకు మాలతిన్ స్ప్రే చేయించి బ్లీచింగ్ పౌడర్ మురికి కాలువలలో వేయించారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిల్వ ఉండడం వలన ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం కౌన్సిలర్ పురుషోత్తం మాట్లాడుతూ మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్సలలో పాతబడిన టైర్లలో కొబ్బరిచిప్పల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉన్నట్లయితే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరి ఇన్స్‌పెక్టర్, అక్షయ్, ముజిబ్, ధర్మేంధర్, నిజాం, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ప్రైవేట్ టీచర్‌గా రాపాక మౌనిక అవార్డు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మాన కొండూర్ మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి స్కూల్‌లో సోషల్ టీచర్, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక మౌనిక మండల ఉత్తమ ప్రైవేట్ టీచర్‌గా ఎంపికై అవార్డును ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు చేతుల మీదుగా అందుకున్నట్లు ఆదివారం తెలిపారు. టీఆర్‌ఎస్‌ఎం (ట్రస్మా) ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని తీగలగుంటపల్లె రంగినేని హాల్లో 2022-23 విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలం ఉత్తమ ప్రైవేట్ టీచర్ రాపాక మౌనికకు టీఆర్‌ఎస్‌ఎం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, టీఆర్‌ఎస్‌ఎం జిల్లా ఈధ్యక్షుడు కె.సంజీవరెడ్డి, కేంబ్రిడ్జి స్కూల్ ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ అవార్డును అందజేసి ఘనంగా సన్మానం చేపట్టి అభినందించారు. ఈ సందర్భంగా కేంబ్రిడ్జి స్కూల్ టీచర్ రాపాక మౌనిక మాట్లాడుతూ మండల ఉత్తమ ప్రైవేట్ టీచర్‌గా అవార్డును అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మండలం ఉత్తమ ప్రైవేట్ టీచర్ అవార్డు పొందిన రాపాక మౌనికకు స్కూల్ కరాస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్, ఉపాధ్యాయురాల్లు అభినందించారు.

## చిక్సితలు పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**రామగిరి-ప్రభాతవార్త**



అనారోగ్యా కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చిక్సితలు పొందుతున్న కల్వచర్ల గ్రామంలోని వ్యక్తికి గ్రామా సర్పంచ్ గంట పద్మ ఆర్థిక సహాయంను ఆది వారం అందించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంకు చెందిన మైలగాని రాజు ఊపిరితిత్తుల, లివర్ సమస్యలతో హైదరాబాద్‌లోని న్యూ యశోద ఆసుపత్రిలో చికిత్సలను గత కొద్ది రోలుగా పొందుతున్నాడు. ఈ క్రమంలో చికిత్సల నిమిత్తం ఇప్పటికే లక్షల్లో ఖర్చు పెట్టారు. ప్రస్తుతం చికిత్సల నిమిత్తం ఇంకా సుమారుగా రూ.6 లక్షలపై ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారనివారి కుటుంబ సభ్యులు సర్పంచ్‌కి తెలపడం జరిగిందని. ఈ క్రమంలో వారి కుటుంబా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకున్న సర్పంచ్ వ్యక్తి గతంగా తన వంతుగా రూ.3 వేలను అకౌంట్ ద్వారా పంపించారు.ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే గ్రామంలోని ఎవరై దాతలు మానవతా దృక్పథంతో అతనికి ఆర్థికంగా అదుకోవాలన్నారు.

## ఇస్కాన్ టెంపుల్‌లో వైభవంగా శ్రీరాధాష్టమి మహోత్సవం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంప్ సమీపంలోని ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీరాధాష్టమి మహోత్సవంను (రాధారాణి అవతరించిన రోజు) సందర్భంగా రాధాకృష్ణులకు మహా హారతి, అభిషేకంలను ఆలయ కమిటి ఆధ్యక్షుల ఆధ్వర్యంలో పురోహితులు వేదమంత్రోచ్చరణాల మధ్య ఆదివారం పూజలు నిర్వహించారు. ఇట్టి వేడుకకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, మెట్‌పల్లి ఎంపిపి మారు సాయిరెడ్డి, పెద్దాపూర్ సర్పంచ్‌లు ముఖ్య అతిథులుగా హాజరు కాగాఈ సందర్భంగా ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ నరహరి దాస్ దివ్య ప్రవచనంను భక్తులకు తెలియపరిచారు. అలాగే మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్, ఆర్మూర్, నిజామాబాద్ చుట్టు పక్క గ్రామాల భక్తులు, ప్రజలు ఆధిక సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొని రాధాకృష్ణుల ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## హిందువాహిణి ఉత్సవ కమిటి అధ్యక్షునిగా అంతగిరి వినయ్

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలోల దేవి శరన్నవరాత్రల్లో భాగంగా శ్రీ హిందువాహిణి ఉత్సవ సమితి అధ్యక్షునిగా ఇల్లంతకుంట మండల కేంద్రనికి చెందిన అంతగిరి వినయ్ కుమార్ మండల యువజన సంఘ సభ్యులు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ మాజి యంపిటిసి కోయ్యడ భాస్కర్ వార్డ్ సభ్యులు చిట్టి ప్రదిప్ రెడ్డి మారుపాక అనిల్ యువజన సంఘల సభ్యులు పాల్గొన్నారు

## బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ తీవ్రంగా ఖండించిన బోల్లారం ప్రసన్న

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలో దళితులందరికి 10 లక్షలు రూపాయలు చోప్పున నవంబర్ 4తేది 2021 నుండి దళిత బందు ఇస్తానని కెసిర్ హమి ఇచ్చి నేటికి రోజులు గడిచిపోతున్న ఇంకా మండలంలో దళిత బందు ఇవ్వకపోవడంతో ఈరోజు నిరసన కార్యక్రమం చేయకండా ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నాం అన్నారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోని కేసీఆర్ మా మండల దళితులకు న్యాయం చేయాలని కోట్లాడితే పోలీస్ అధికారులపై టిఆర్ యస్ ప్రభుత్వం ఒత్తిడి తీసుకోచ్చి అక్రమ అరెస్టులు కేసులు పెట్టి ఎన్ని రోజులు రాజకియ పబ్బం గడుపుతరు రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని యెడల మండల ప్రజలతో కలిసి ప్రజా ప్రతినిధులను నిలదిస్తామన్నారు అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు రానున్న రోజుల్లోమా ఉద్యమన్ని తీవ్రత చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దండవేని రజినీకాంత్.పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రవణ్.ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి గౌడ్.అనిల్ తదితరులు పాల్గోన్నారు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గోన్నా జేడ్పి వైస్ చైర్మన్

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం పోత్తురు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ రోజు వినాయకుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించి అన్నదానం కార్యక్ర మంలో పాల్గోని భక్తులకు భోజనలు వడించినా రాజన్న సిరిసిల్ల జెడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు ఈ కార్యక్రమంలో గంగారెడ్డి గుంటి అంజయ్య. శ్రీనివాస్‌గౌడు. కరుణకర్ రెడ్డి,శ్రీనివాస్. వెంవటేష్. కార్తీక్.అనిల్. రాములు. సతీష్.మహేందర్. శ్రీకాంత్ నాగార్జు.లింగ రెడ్డి తదితరులు పాల్గోన్ని గణపయ్యను దర్శించుకున్నారు.

## అల్లూరు రోడ్ వినాయక మండపం వద్ద అన్నదానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యైటింక్లయిన్‌కాలనీ పరిధిలోని అల్లూరు రోడ్ నెంబర్ 1 వద్ద నెలకొల్పిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస్, నాయకులు కలాధర్ రెడ్డి, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, బదావత్ శంకర్ నాయక్ హాజరై అన్నదానం ప్రారంభించారు. విగ్రహ దాత, అన్నదాత జంగాల శ్యాం కుమార్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందల సంఖ్యలో భక్తులు హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు బంగారి శివ, వంగర లింగమూర్తి, కొండ్రా సత్యనారాయణ గౌడ్, దేవనపల్లి చక్రపాణి, దేవనపల్లి సురేందర్, రణవేన శ్రీశైలం, బొజ్జ శ్రీనివాస్, మధుర కవి ప్రసాద్, జుంజూపల్లి కుమార్, ఎంపటి భాస్కర్, సుంకరి రాజలింగు, పీక సంపత్, వంగర అనిల్, అఖిల్, వినయ్, సన్ని, పవన్ తదితరులున్నారు.

## అగస్టు నెల పింఛన్లు వెంటనే విడుదల చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



వృద్ధాప్య, వితంతుల పించాన్లు అగస్టు నెల పించాన్లు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్ చేశారు. అదివారం నిర్వహించిన సమావేశంలో మూషం రమేష్ మాట్లాడుతూ అగస్టు నెలలకు సంబంధించిన వృద్ధాప్య పెన్షన్, అసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ నెల దాటిపోయిన విడుదల చేయలేదని అన్నారు. చాలా మంది వృద్ధులు పెన్షన్ డబ్బులు రాకపోవడం వలన మందులకు డబ్బులేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. బీడి కార్మికులు బీడి పెన్షన్ కొరకు వితంతు మహిళలు పెన్షన్‌పై అదారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని ప్రభుత్వ కొత్తలో మొదటి వారం పెన్షన్ డబ్బులు అందిస్తూ వచ్చింది ప్రస్తుతం నెల చివరి దాకా కూడా డబ్బులు ఖాతల్లో జమ చేయడం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం పెన్షన్ విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో శ్రీరాములు, సదానందం, రమేష్, చంద్ర పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులలో ఉత్తమ సేవలు అందించినవారిని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రంగినేని సమావేశ మందిరంలో ట్రస్మా రాష్ట్ర అద్యక్షులు యాదగిరి శేఖర్రావు, జిల్లా అద్యక్షులు కోరం సంజీవ్ రెడ్డి, ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లాలో మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు సెయింట్‌మదర్‌థెరిస్సా పాఠశాల నుండి కుర్మచలం రత్నాకర్, వీణాధరి పాఠశాల నుండి కనికట్ల మల్లేశం, ఝాన్సీ ఇంగ్లీష్‌మీడియం నుండి ఎండి లతిఫ్, ఝాన్సీ తెలుగుమీడియం నుండి రాజమౌళి, గీతా విద్యాలయం నుండి సృజన్, ఎక్స్‌లెంట్ పాఠశాల నుండి కర్ర సంధ్య, ఆకాష్ పబ్లిక్ స్కూల్ నుండి చిందం రజిత, అక్షయ పాఠశాల నుండి తమ్మడిశ్రీమతి, క్రిష్ణవేని టాలెంట్ స్కూల్ నుండి మేడిశంబయ్య, తదతరులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రశాంస పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. దీనికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, ట్రస్మా నాయకులు కరస్పాండెంట్లు అవార్డులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, నాగోతు వినోద్‌కుమార్, గోనే రవి, కునమల్ల దేవానంద్, తమ్మడి కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను

కొడిమ్యాల ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గంలో బిజేపి బలోపేతానికి కృషి చేస్తానని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్తానని నరేంద్రమోడి నాయకత్వంలో పనిచేస్తూ కార్యకర్తలను నాయకులను కలుపుకుంటూ పని చేస్తాననిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండలాల నాయకులు మావురం సుదర్శన్‌రెడ్డి, ఒంటెల కరుణాకర్, కోల అశోక్, రెకులపల్లి రవీందర్ రెడ్డి, నేరేల్ల శ్రావణ్‌రెడ్డి, గుడి రవీందర్ రెడ్డి, సోమిడిమహేందర్, కాయిత అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

## పోన్నల చక్రపాణిని పరమర్శించిన టిఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

తంగళపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామా అధ్యక్షుడు పొన్నల చక్రపాణిని టిఆర్ఎస్ సినియర్ నాయకుడు బోల్లి రాంమోహన్ అదివారం పరమర్శించారు. చక్రపాణి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరమర్శించారు. అనంతరం 10వేల అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మాట్లా మధు, శ్యాగ దేవేందర్, స్రవంతి, కృష్ణ, అవినాష్ రెడ్డి, సర్వసతి, బండి జగన్ రాజేశ్వర్ రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వీలిన గ్రామాల అధికార పార్టీ కౌన్సిలర్ రాజీనామ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విలీన గ్రామాల అధికార పార్టీ కౌన్సిలర్లు వెంటనే రాజీనామ చేయాలని ఐక్యవేదిక నాయకులు లింగంపెల్లి మధుకర్ డిమాండ్ చేశారు. అదివారం పెద్దూరు గ్రామంలోని పెద్దమ్మ దేవలయం వద్ద విలీన గ్రామల ఐక్యవేదిక నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ పార్టీల పేరుతో అధికార పార్టీ కౌన్సిలర్లు రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వనికి వారదిగా ఉండి విలిన గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అసత్య అరోపణలు చేయడం సరికాదని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని విలిన గ్రామాల ప్రజలు అధికారుల చుట్టు తిరిగిన సమస్యలు పరిష్కరం అవడం లేదని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేస్తున్నారని అరోపించారు. రాజకీయ లాభాపేక్ష కొసం కాదని తెల్చి చేప్పారు. ప్రజలపై నిజంగా అధికార పార్టీ కౌన్సిలర్లుకు ప్రేమ ఉంటే మంత్రితో మాట్లాడాడి విలీన గ్రామలను సిరిసిల్ల అర్బన్ మండలంగా ప్రకటించేలా చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈ సమవేశంలో బిజేపి కౌన్సిలర్ బొల్గం నాగరాజు, నాయకులు చెన్నమనేని కమలాకర్ రావు, అశోక్, మల్లేశం, బాలరాజు, మంగ కిరణ్, ప్రశాంత్ గౌడ్, రమేష్‌గౌడ్, వంశీ యాదవ్, పర్శురాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన 7గురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన నివాసంలో అందజేశారు. ఈ మేరకు సత్తు విజయ 32వేలు, బత్తిని లత 20 వేలు, పోగుల మల్లేష్ 18వేలు, చీకట్ల అంజలి 16 వేలు, ఉండేటి సరోజన 16 వేలు, కముటం సంధ్య 14.5 వేలు, నెల్లి అక్షిత 10.5 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అద్యక్షులు టిఆర్ఎస్ పార్టీనాయకులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు అకుల సురేష్, పోగుల రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## చర్చిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చొప్పదండిప్రభాతవార్త:

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలోని హోలిషాలోం చర్చిలో బైబిల్ టీచర్లను చొప్పదండి నియోజక వర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బైబిల్ కళాశాల ప్రిన్సిపల్ బిషప్ శాంతి కుమార్ ఉపాధ్యాయురాలు ఆగ్నేష్ తదితరులను శాలువాతో సన్మానించి మెమోంటో పరిశుద్ధగ్రంథము అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్ష కార్యదర్శులు ఎజ్రా మల్లేశం, యాదిప్రకాష్ కార్యదర్శి స్టీరింగ్ కమిటి చైర్మెన్ పట్టెం అబ్రహం ముత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

## గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి

వీర్నపల్లి ప్రభాతవార్త:



గిరిజన సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచి భూక్య శ్రీనివాస్ అన్నారు. వీర్నపల్లి మండలం జవహర్‌లాల్‌నాయక్‌తండాలోని బంగిరెడ్డితండాలో బోగ్ బండార్ నిర్వహించారు. సేవాలాల్, జగదాంబలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకుడు నవీన్‌నాయక్, బంగిరెడ్డితండా యూత్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో కుంకుమ పూజలు

వీర్నపల్లి, ప్రభాతవార్తః



వీర్నపల్లి మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని పూజించారు. అనంతరం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం బండ రామచంద్రం కుమారుల సహకారంతో 1600 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సుభాష్‌నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

వీర్నపల్లి, ప్రభాతవార్తః



నిరవదిక సమ్మె చేస్తుననన వీఆర్ఏల సమస్యలను పట్టించుకోకపోవడంతో ఇద్దరు వీఆర్ఏల మృతి చెందినట్లు ఐకాస మండలా ధ్యక్షుడు గంగాధరి నాంపెల్లి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం సంతాపం తెలిపారు. వారి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబానికి నష్ట పరిహారంతోపాటు ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి లక్ష్మిరాజం, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల అన్నదాలు, వినాయకునికి ప్రత్యేక పూజలు

గంగాధర, ప్రభాతవార్త...



వినాయక పండుగ పురస్కరించుకొని గంగాధర మండలంలో వాడవాల వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. నవరాత్రులలో బాగంగా ఆదివారంతో ఐదవ రోజు అవడంతో మండపాల ముందు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండలం కేంద్రంతో పాటు మధురానగర్ చౌరస్తా, నాగిరెడ్డిపూర్, బూర్గుపల్లి, లక్ష్మిదేవిపల్లి గ్రామాలతోపాటు పలు గ్రామాలలో దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సెలవు రోజు కావడంతో కుటంబ సమేతంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు మహిళలు వృద్దులు పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్త తరలిరావాలి

## తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని సెప్టెంబర్ 5నుండి జరగబోయే ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమానికి బైక్ ర్యాలీకి ప్రతీ కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్నటువంటి వ్యతిరేకతను ఎండగట్టే విధంగా గ్రామాల్లో బైక్



ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడేది బీజేపీయేనని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మానకొండూర్లో బీజేపీ ని గెలిపించేందుకు కార్యకర్తలతో పాటుగా నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఈసీ మెంబర్లు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు తమ్మన వేణి రాజుయాదవ్, పబ్బ తిరుపతి, ఒడ్నాల రవీందర్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల అధ్యక్షుడు కంది రాజేందర్‌రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, రేగూరి సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినారాయణస్వామి దేవాలయం చైర్మన్‌ను పరామార్శించి జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త



ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి కరీ ం నగర్‌లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంథని పట్టణంలోని శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయం దేర్మన్ ఒల్లాల ఆశోక్‌ను ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామార్శించారు. గత వారం రోజుల క్రితం మంథని పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. కాగా ఒల్లాల ఆశోక్ త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని జడ్పీచైర్మన్ పుట్ట మధు కోరారు.

# సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే తెరాసాలో చేరికలు

## - పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నుంచి తెరాసాలో చేరుతున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ దొడ్ల శ్రీనివాస్, యూత్ నాయకులు సాయి రాం తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ తెరాసా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెరాసా మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య, గంధం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన బీరవెల్లి రవీందర్‌కు 25,500 రూపాయల, కొండెళ్ల శిరీషకు 15వేల రూపాయల, డి.రోజకు 13500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. గత కొన్ని రోజుల క్రితం వీరు అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా వీరికి మంజూరైన చెక్కులను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆదివారం ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయులు దాసరి చంద్రమౌళి గౌడ్, రత్న కొమురయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ, చీరాలవెంకటయ్య, తీగల సత్యనారాయణ రావు, అల్లాడి గోపాల రావు, లక్కం ప్రభాకర్, సముద్రాల సాయిలు, రవీందర్, నారాయణమూర్తి, రత్న నాగరాజు, గోత్రల సదయ్య తదితరులున్నారు.

# ఢీల్లీ కాంగ్రెస్ సభలో పాల్గొన్న మంథని కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త



దేశంలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజీల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏఐసిసి ఆధ్వర్యంలో ఆదివారం ఢీల్లీలోని రాంలీల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మంథని మండల కాంగ్రెస్ అద య్యక్షుడు సెగ్గెం రాజేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు మంథని నుండి కాం గ్రెస్ నాయకులు ఢీల్లీ కి తరలివెళ్లి కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఢీల్లీకి తరలివెళ్లిన వారిలో సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్,ఐఎస్‌టియుసి జాతీయ కార్యదర్శి పేరవేన లింగయ్యయాదవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మాజీ సర్పంచ్ లు దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, సీమంతుల ఓదెలు, చిదురాల దామోదర్‌రెడ్డి, తమ్మిశెట్టి రవి, సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఊట్ల అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు

కోరుట్ల, ప్రభాతవార్త




జగితా ్యల జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు రాపెల్లి రాజుగంగారాం అధ్యక్షతన గ్రంథాలయం కోరుట్ల ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు, సిరిసిల్లా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఆకునూరి శంకరయ్యలు మాట్లాడుతూ శా స్త్రీయ దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు రామారావు ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లారం రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దేవనపల్లి సత్యనారాయణ, సమన్వయ కర్త, అడ్వకేట్ చెన్న విశ్వనాథం, జనరల్ సెక్రటరీ రాస భూమయ్య, కాయితి శంకర్, రాజేశం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శిగా గోపి కృష్ణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల అభున్నతికి కృషి చేస్తాననని బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ అన్నారు. హైదరాబాద్‌లోని బిసి.భవన్‌లో జాతీయ బీసీ సంఘ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు బీసీల ముద్దుబిడ్డ ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు నీలి వెంకటేశం చేతుల మీదుగా రాష్ట్ర బీసీ యువజన సంఘ కార్యదర్శిగా గోపికృష్ణ, సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్‌నుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్‌రాజు, తంగల్లపల్లి రాజ్‌కుమార్, జాతీయ కార్యదర్శి కోల జనార్ధన్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రఘుపతి, నాయకులు రావుల రాజు, రామ్‌కోటి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన మల్లాపూర్ వాసి లింగారెడ్డి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం పీఎస్ కాశేవాడ ఉల్లంపల్లి నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తిమ్మాపూర్ మండల మల్లాపూర్ వాసి ఇనుకొండ లింగారెడ్డికి మల్లాపూర్ గ్రామసర్పంచ్ మామిడి సతీష్, పాశం శ్రీనివాస్, రాగుల పర్శారాములుగౌడ్, పుప్పాల రవి, పాశం రాకేష్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

# నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘ సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గన్ని ఎన్ను కున్నారు. మండల అధ్య క్షుడిగా చిన్నమెట్‌పల్లికి చెందిన బేతి దుంపేటాద్రి, ప్రధాన కార్యదర్శిగా పైడిమడుగుకు చెందిన బొల్లారపు వినోద్‌ను, జిల్లా అధ్యక్షుడు అరెల్లి లక్ష్మిరాజం, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షుడు అర్మూర్ గంగాధర్ సమాక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్,పెద్దబాబు,రవి,తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ వనిత క్లబ్‌లో ఫుడ్ ఫెస్టివల్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణం లోని వినాయక నవరాత్రి ఉత్స వాల సందర్భంగా వాసవీ క్లబ్ గ్రేటర్ కోరుట్ల, వాసవీ వనిత క్లబ్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వ హించారు. ఈ ఫెస్టివల్‌లో 20మంది మహిళలు రకరకాల వంటకాలు తయారు చేసి పంపిణీ చేశారు. ఈ కార య్రకమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సుధీర్, జిలా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సురేష్, వాసవీ క్లబ్ కోరుట్ల అధ్యక్షుడు కొత్త సునీల్, ప్రధాన కార్యదరన్శి రేగొండ శిరీష్, కోశాధికారి బాశెట్టి చైతన్యబాబు, వాసవీ వనిత క్లబ్ అధ్యక్షుడు నీలి శ్రీలక్ష్మి, మాధురి, ప్రవీన్, వాసు, మహేష్, రాజేంద్రప్రసాద్, పవన్, నారాయణ, రాంప్రసాద్, జగన్, సుందరవరదరాజన్, శ్రీహరి, కిషన్, మారుతి, శ్రీనివాస్, కోటేష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ భార్య లక్ష్మి ఇటీవల మరణించింది. కాగా ఆయన కుటుంబాన్ని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, పోతారం ఎంపీటీసీ పులి శివరీషహరిప్రసాద్, కాంగ్రెస్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి ఉరుమడ్ల కృష్ణమాచారి, ఎండి.నవాబ్, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు ఆకుల సంతోష్, ఎస్కే గోరెమియా తదితరులున్నారు.

# పిఆర్‌టియూతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




తెలంగాణ పీఆర్‌టీయూ సంఘంతోనే ఉపాధ్యాయ సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తోందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. పీఆర్‌టియూ టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అత్యవసర కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక ట్రినిటి కళాశాల సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిదిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 317 జీవోతో నష్టపోయిన ప్రతి ఉపాధ్యాయునికి న్యాయం చేస్తుం దన్నారు. త్వరలోనే పదోన్నతుల, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలయ్యే విదంగా సంఘం కృషి చేస్తుందన్నారు. సీపీఎస్ రద్దు కోసం ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తుందన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన డి.కుమార్, కె.రాజు, అనిల్‌కుమార్, వెంకటరమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలను జిల్లా శాఖ ఘనంగా సన్మానించింది. సమావేశంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా ముంజాల హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులుగా కుర్మ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్య క్షులుగా నాంపెల్లి రాజ్‌కుమార్, కుంట రామన్న , తాళ్లపల్లి రమేష్, రాష్ట్ర కార్యదర్శులుగా పెరటి రవీందర్, చలువాజి మాధవరావు, జినుకల వెంకటేష్, పిట్టల రవీందర్, కజ్జం రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గందు కృష్ణమూర్తి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాసెట్టి రవినందన్‌రావు, ఆకుల రాజన్న, బొంతల సతీష్‌బాబు, మెరుగు రాజమౌళి, రాజారాం, సంపత్‌రెడ్డి, కర్నె రాజు తదితరులున్నారు.

## తమ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వినాయకుడికి వినతిపత్రం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల గ్రామ రెవెన్యూ సహాయకుల ఐక్యకార్యచరణ (వీఆర్ఏ జేఏసి) ఛైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో చేస్తున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె 42వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని వినాయకుడికి వినతిపత్రం అందించారు. అనంతరం మండల వీఆర్ఏ జేఏసి కోఛైర్మన్ భైరుమల్ల తిరుపతి మాట్లాడుతూ గత 42 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం శోచనీయమని, కావున ముఖ్యమంత్రి కేసిఆర్ తక్షణమే స్పందించి గతంలో ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, సర్వీస్ రూల్స్ వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇట్టి సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోఛైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాలో డిసిసి అధ్యక్షుడు కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఏఐసిసి న్యూఢిల్లీ ఆద్వర్యంలో కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన ధర్నాలో పెద్దపల్లి జిల్లా నుంచి డిసిసి అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య పాల్గొన్నారు. ఆయన వెంట టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐఎన్‌టిసి నాయకులు గుమ్మడి కుమారస్వామి, జిల్లా ఎస్సీ అధ్యక్షుడు కలవల శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అక్బర్ అలీ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా మహేందర్

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జిల్లా విద్యాశాఖ తరపున ప్రధానం చేయనున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ప్రైవేట్ ఉపాధ్యాయుల విభాగంలో కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు సిలివేరి మహేందర్ ఎంపికయ్యారు. కరీంనగర్‌లో గత 19 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ వివిధ క్రీడల్లో జాతీయస్థాయిలో పథకాలు సాధించి క్రీడాకారులుగా తీర్చిదిద్దాడు. స్వతహాగా జాతీయస్థాయి ఖోఖో క్రీడాకారుడైన సిలివేరి మహేందర్ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ వాస్తవ్యుడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1998లో ఉత్తమ క్రీడాకారుడిగా అప్పటి కలెక్టర్ బిఆర్ మీనా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. తాజాగా వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికవడం విశేషం.. సోమవారం రాష్ట్ర బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సంధర్భంగా మహేందర్‌ను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డివైఎస్‌వో రాజవీరు, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, పెటా సంఘాల బాధ్యులు అంతడుపుల శ్రీనివాస్, యూనిస్ పాషా, సొల్లు సారయ్య, అంతటి శంకరయ్యతో పాటు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ బాధ్యులు రవీందర్, వెంకట ఉమాపతి, దాసరి రమేష్, పులి రమేష్, గణపతి, ముస్తఫా, బిట్ర శ్రీనివాస్, బైరగోని రవీందర్, బాలసాని రాజ్‌కుమార్, దాసరి ప్రసాద్, గెల్లు మధుకర్, సంపత్, లెక్కల సంతోష్ కుమార్ తదితరులు అభినందించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం చేసిన నల్ల

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం గుంపుల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోడం మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహార్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని పంపగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, నల్ల ఫౌండేషన్ సభ్యులు జీల రాజేందర్, బుచ్చయ్య, బాబురావు, వినోద్, సాగర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ ఆత్మకు శాంతి చేకూరాలి

### సీఎం కెసిఆర్ వీఆర్ఏలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వీఆర్ఏ అశోక్ మరణం పట్ల ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా వీఆర్ఏ చైర్మన్ బండారి వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సంధర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వీఆర్ఏ అశోక్ పేస్కేల్ రాదేమోనని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను సీఎం కెసిఆర్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## కారు, ట్రాక్టర్, ట్రాలీ, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ బాండ్లు

### - ప్రీమియం చెల్లించిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన కారు, ట్రాక్టర్, ట్రాలీ, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కొరకు డ్రైవర్లు, వార్డు సభ్యులు సతోష్ మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావుని కోరగా వారు స్పందించి ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం చెల్లించి మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు ఇన్సూరెన్స్ బాండ్లను పంపగా ఆదివారం వార్డు సభ్యులు మీనుగు సంతోష్ 60 ఇన్సూరెన్స్ బాండ్లను అసోసియేషన్ అధ్యక్షులు మార్కా శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాక్షులు ముద్దసాని కుమార్ సమక్షంలో డ్రైవర్ల అందరికి సంతోష్ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.... ఇన్సూరెన్స్ ప్రిమియం చెల్లించి మాకు ఇన్సూరెన్స్ బాండ్లు అందేలా చూసిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావుకు మా అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు మీనుగు సంతోష్, కారు అసోసియేషన్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దసాని కుమార్, శ్రీకాంత్, అనిల్, మహేష్, సదానందం, స్వామి, కుమార్, రాజు, రాకేష్, సుధాకర్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ రమణ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



పద్మశాలి ముద్దుబిడ్డ, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎలగందుల రమణ జన్మదినాన్ని పురస్కరించుకొని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నెహ్రూవిగ్రహం వద్ద జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి అయిల రమేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మశాలి లను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ రమణకు ఎమ్మెల్సీ పదవి అప్పజెప్పడం శుభ పరిణామం అని, రానున్న రోజుల్లో పద్మశాలిలను గుర్తించి పద్మశాలి లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే పద్మశాలీలను ఆదుకోవడానికి చేనేత బంధును ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పద్మశాలి వృత్తిపై జీవనం సాగిస్తున్న వస్త్ర వ్యాపారుకు సబ్సీడీపై మోపెడ్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెగడ చందు, పోపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్, యువజన సంఘం నాయకులు బొల్లి నగేష్, ఆడెపు సదానందం, దూడం లింగమూర్తి, సుంక మేహేష్, దూడం ఆంజనేయులు, నల్ల పోచమల్లు, చిలగాని సందీప్, సుంక శ్రీశైలం, ఆడెపు యాదగిరి, యెల్లే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్ధిక సహాయం చేసిన నల్ల

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం గుంపుల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కోడం మురళి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహార్ రెడ్డి 50 కేజీల బియ్యాన్ని పంపగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, నల్ల ఫౌండేషన్ సభ్యులు జీల రాజేందర్, బుచ్చయ్య, బాబురావు, వినోద్, సాగర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని శుభమస్తు గార్డెన్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌తో కలిసి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదినం సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ ఎల్ రమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గణేష్ నగర్ రెసిడెన్స్ సంక్షేమ మండలి ఆద్వర్యంలో కుంకుమపూజ, అన్నదానం

## సంఘ భవనానికి రూ.10 వేలు విరాళం అందించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎల్‌జి గార్డెన్‌లో వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణేష్ నగర్ సంక్షేమ మండలి ఆద్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ,కుంకుమ పూజ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.జడ్పి చైర్ పర్సన్ మాట్లాడుతూ విఘ్నలకు అధిపతి అయిన విఘ్నేశ్వరున్ని భక్తి శ్రద్దలతో కొలువాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యములతో ఉండాలని కోరుకున్నానన్నారు.అనంతరం గణేష్ నగర్ సంఘ భవనానికి రూ.10 వేలు విరాళం అందజేశారు.ఇందులో భాగంగా 40 మంది చిన్నారులకు సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా 100 మంది మాతలచే ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు.తదనంతరం మేడిశెట్టి లక్ష్మినారాయణ,వసంత దంపతులచే అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి,గణేష్ నగర్ రెసిడెన్సి సంక్షేమ మండలి సభ్యులు,మాతలు,చిన్నారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి హోమాలు, కుంకుమ పూజలు, అన్న దానాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఆదివారం రోజున గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానాలు, గణపతి హోమాలు, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. చిన్న ముల్కనూర్ లోని హనుమాన్ టెంపుల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేయగా, చిగురుమామిడి లోని శాంతినగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కూడా అన్నదానం చేశారు. సుందరగిరి గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, గణపతి హోమం నిర్వహించారు. ఇందులో పదిహేను మంది జంటలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో అన్నదానాల ఏర్పాట్లలో నిర్వాహకులు, కన్నుల పండువగా భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ఎస్సై దాస సుధాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# గుండెపోటుతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన సమీరా ఛానల్ అధినేత వనమాల రాజేశ్ తండ్రి వనమాల సహదేవ్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్ కూతురు రాజేష్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చందా విద్యాసాగర్ రావు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి గోలి రామకృష్ణ రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,పాలేరు ఎమ్మెల్యే ఉపేంధర్ రెడ్డి.వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్‌లు చుక్క నవీన్,ముస్కు నారాయణరెడ్డి, రైతు బందు సమితి మండల కన్వీనర్ నక్కుల రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర సమరయోధులు ఆండళ్ రావుకు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



స్వాతిఎమ్మెల్యే సుద్దాల దేవయ్యృషి చేస్తుందని అన్నారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని సూచించారు.

# స్వచ్ఛ గురుకుల పోస్టర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే సుంకె

చొప్పదండి ప్రభాతవార్త:




సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆద్వర్యంలో ఈ నెల 5 నుండి 11వ తేది వరకు నిర్వహించే స్వచ్ఛ గురుకుల వాల్ పోస్టర్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. ఈ మేరకు చొప్పదండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ .స్వాతి, రుక్మాపూర్‌లోని సైనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య లతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గురుకులాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని అన్నారు. స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని సూచించారు.

# వినాయకుడిని దర్శించుకున్న రూరల్ సీఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో మార్కండేయ దేవస్థానంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని రూరల్ సీఐ ఉపేందర్, స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను పద్మశాలి సంఘం నేతలు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, మచ్చ ఆంజనేయులు, సామాల రమేష్, బండి జగన్, నులుగొండ శ్రీనివాస్, మేన నాగరాజు, రమేష్ కోడం, శ్రీధర్, రమేష్, లింగం, భీమని అరవింద్, బండారి మల్లికార్జున్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మిక నాయకుడు తోట ధర్మేందర్‌కు ఆత్మీయ సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ఒమన్ తెలంగాణ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు నరేంద్ర పన్నీరు గల్ఫ్ కార్మిక నాయకుడు తోట ధర్మేందర్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ తోట ధర్మేందర్ సామాజిక బాధ్యతతో గల్ఫ్ కార్మిక నాయకుడిగా గల్ఫ్‌లోనే కాకుండా స్వరాష్ట్రంలో కూడా ఎంతో మందికి తన సేవలు అందిస్తున్నారని వారు ఇక ముందు కూడా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని భగవంతుడు వారికి ఆ శక్తి సామర్థ్యాలు అందివ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒమన్ తెలంగాణ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షులు నరేంద్ర పన్నీరు ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తీక్, గడ్డం రవి, ఒలవేణి తిరుపతి, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

ఎలిగేడు,ప్రభాతవార్త :



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపా ధ్యాయ దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యా ర్థులతో మమేకమై నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు ఎంపికను జిల్లా అధికారులు ప్రకటించారు. ఎలిగేడు మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఎలిగేడ్ ఇన్చార్జి ఎంఈఓ ధూళికట్ట ప్రధానోపాధ్యాయురాలు కవిత,ఎంపీపీ ఎస్ లాలపల్లి ,ప్రధాన ఉపాధ్యాయుడు బొల్లం ప్రవీణ్, ఎస్జీటీఎస్ చంద్రమౌళి,ఎస్జిటిఎస్: ముప్పిరితోట కూకట్ల తిరుపతి,ఎంపీ యుపిఎస్ బూరహాన్ మియాపేట పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక అయ్యారు.

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసి కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



హైకోర్టు జడ్జిగా నియమితులైన ఇవి వేణు గోపాల్‌ను ఆది వారం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జోరుగా అక్రమ రేషన్ బియ్యం దందా

**- రేషన్ బియ్యం దందాలో మైనర్లు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మండలంలో గత కొన్ని రోజుల నుండి అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా కొనసాగుతుంది. ఇందులో ప్రధానంగా మైనర్లే రేషన్ బియ్యం దందా చేయడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ తిరిగి మళ్లీ రైస్ మిల్లులకు అమ్మడం పరిపాటిగా మారింది. రైస్ మిల్లుల్లో నుండి తిరిగి అవే రేషన్ బియ్యం ఎఫ్‌సిఐ గోదాములకు పంపిస్తున్న జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ అక్రమ రేషన్ బియ్యం దందాలో రేషన్ బియ్యం స్మగ్లర్లు మైనర్ల ద్వారా కొనుగోలు చేయిస్తూ చదువుకోవాల్సిన బాల్యాన్ని మొగ్గలోనే తుంచి పారేస్తూ వారి భావి భౌతన్య జీవితాన్ని తుంగలో తొక్కేస్తున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆపరేషన్ ముస్కాన్ మరియు ఆపరేషన్ స్మైల్ ద్వారా ఎంతోమంది బాల కార్మికులను విముక్తి కలిగించారు. అయినా రేషన్ బియ్యం స్మగ్లర్లు బాలల చేత ఇలాంటి దందాలు చేస్తున్నా చైల్డ్ వెల్ఫేర్ అధికారులు బాల కార్మిక నిర్మూలనపై చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మైనర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లినా వారిపై కేసులు నమోదు చేయకుండా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తారని ఉద్దేశంతో రేషన్ బియ్యం స్మగ్లర్లు ఈ దందాలో రెచ్చిపోతున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు అక్రమ రేషన్ బియ్యం స్మగ్లర్లపై రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన మేయర్



**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** మేయర్ బాల్య స్నేహితుడు ఇటీవల హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై మొదటి సారి కరీంనగర్‌కు వచ్చిన వేణుగోపాల్‌ను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు రాంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. హైకోర్టు జడ్జి వేణుగోపాల్‌ను మేయర్ సునీల్‌రావు శాలువాతో సత్కరించి పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్ నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పలు అంశాలపై ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రాజేందర్‌రావు, దిండిగాల మహేష్ తదితరులున్నారు.

## సర్వమతాల సమ్మేళనమే తెలంగాణ : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సర్వమతాలను సమానంగా చూడడంతో ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని మైనారిటీ బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలిచారన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీతా కార్మికులు ప్రభుత్వం ప్రతినెల ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఘనత దివ్యాంగులకు నెలకు రూ. 3016 వితంతువులకు, ఇతర కేటగిరీల వారికి రూ. 2016చొప్పున అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలుస్తున్నారన్నారు. సీయం కేసీఆర్ నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాటపై నిలబడే నాయకుడు సీయం కేసీఆర్ పాలనలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా తనకిచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం పాటుపడుతానని త్వరలోనే ప్రతి మీ ఇంటికి వస్తానన్నారు. పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను చేయడంతో పాటు వారి ఆత్మగౌరవం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేష్, బైతుల్ మాల్ వెల్ఫేర్ సొసైటీ మౌలానా మజర్ కాస్మీ, నజీబొద్దీన్, ఖయూం,ఖయ్యూం, రఫీ, సాబీర్అలీ తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

**- గణపతి హోమం చేసిన మేయర్ దంపతులు**



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లో ఆదివారం సతీసమేతంగా గణపతి హోమం చేశారు. నగరంలోని 33వ డివిజన్ భగత్‌నగర్ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపాన్ని మేయర్ సునీల్‌రావు అపర్ణ దంపతులు సందర్శించారు. వినాయక మండపంలో విఘ్నేశ్వరుడికి మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతులతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పుణ్య దంపతులు గణపతి హోమంలో పాల్గొని వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజ చేస్తూ గణపతి హోమం వ్రతాన్ని చేశారు. అనంతరం హోమ గుండానికి మంగళహారతులు ఇచ్చి మేయర్ సునీల్‌రావు, అపర్ణ దంపతులు, హోమ గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేద పండితుల హోమంలో పాల్గొన్న మేయర్ దంపతులను వేద మంత్రోచ్చారణతో అక్షింతలు వేస్తూ ఆశీర్వచనం అందించారు. మరోవైపు భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండలంతో పాటు ఆదర్శ యూత్ క్లబ్ మండపం వద్ద అన్నదానం చేశారు. నగర ప్రజలు విఘ్నాలను తొలగించి గణనాథుడు దీవెనలు అందిస్తూ ఆయురారోగ్యాలను ప్రసాదించి కోర్కెలు నెరవేర్చాలని మేయర్ కోరుకున్నారు.

# అభివృద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కడుతారు

**- కాంగ్రెస్ పార్టీని విమర్శించటం సరికాదు - మంథని కాంగ్రెస్ నాయకులు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి పనులను చూసే నియోజకవర్గం ప్రజలు నాలుగు పర్యాయాలుగా తమ నాయకుడు శ్రీధర్‌బాబును అక్కున చేర్చుకున్నారని మంథని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, జంజర్ల శేఖర్, పోలు శివ, నూకల బానయ్య అన్నారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని నియోజకర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ ద్వారనే జరిగిందని ప్రజలకు సేవచేసేవారిని ప్రజలుగుర్తిస్తారని అందుచేతనే నాలుగు పర్యాయాలు తమ నాయకున్ని గెలిపించుకున్నారని ఆయన అన్నారు. ప్రజలకు సేవచేస్తే నాలుగునంవత్సరాలకే ఎందుకు తిరస్కరిస్తారని వారు అన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని అ సెంబ్లీ సాక్షిగా తమ నాయకుడు శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగిందన్నారు. గత 8సంవత్సరాలనుండి ఎందుకు ఆసరా పెన్షన్లను ప్రజలు ఇవ్వలేదని వారు అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ అందించే విధంగా అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు కృషిచేయాలన్నారు. ఆసరా పెన్షన్ల అనుమతి పత్రాల పంపిణీ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దేశానికి



స్వాతంత్ర్యం తీసుకవచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషిచేసిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు మంథని నియోజకవర్గంలో తమ నాయకుడు శ్రీధర్‌బాబు పేరు తీయనిది వారికి పబ్బం గడిచే పరిస్థితి లేదన్నారు. తమ నాయకుడు గత 8 సంవత్సరాల నుండి ఏ ఒక్క టిఆర్ఎస్ నాయకుని పేరు మాట్లాడలేదని వారు గుర్తు చేశారు. తమ నాయకుడు శ్రీధర్‌బాబుపైన మరోసారి తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగినవిధంగా బుద్ధిచెపుతారని వారు అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మంథని సత్యం, గోటికార్ కిషన్, కుడుదుల వెంకన్న, రాంరాజశేఖర్, బండారి ప్రసాద్, గుండా రాజు, ఎరుకల రమేశ్‌బాబు, పోరండ్ల రంజిత్, మంథని కరుణ కృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని జిల్లా కేంద్రంలో ఆర్‌డీవో కార్యాలయం ఎదుట చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కల్పించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం చేసిందన్నారు.ఉపాధ్యాయ ఎంపిక కొరకు డిఎస్సిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు.ప్రభుత్వ వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తంగళపెల్లి అధ్యక్షుడు టోని,నాయకులు గోనే ఎల్లప్ప, న్యాయవాది వేణుగోపాల్,లింగాల భూపతి,మధుకర్,వేలుమ తిరుపతి రెడ్డి, రవిగౌడ్,మునిగెల రాజు,బాలు,అభినయ్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు




## బండి నాయకత్వంలో బిజెపి బలోపేతం

**- నియోజకవర్గ ప్రజల కోసం పూర్తి సమయం కేటాయిస్తా**

**- బిజెపి అధ్యక్షులతో మాజిమంత్రి సుద్దాలదేవయ్య సమావేశం**

**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో మరింత బలోపేతం అయిందని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. ఈ మేరకు ఆయన నివాసంలో నియోజకవర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల మండల శాఖ అధ్యక్షులతో ఏర్పాటు



చేసిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో బిజెపి మరింత బలోపేతం అయ్యేందుకు బండి సంజయ్ ఆదేశ లమేరకు పార్టీ బలోపేతానికి పకడ్బంది ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలోని ప్రజల పక్షాన నిలిచేందుకు పూర్తి సమయాన్ని కేటాయిస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. బిజెపిని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేసి ఇంటింటి మీద బిజెపి జెండా ఎగరవేస్తామని అన్నారు. తను చొప్పదండి ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసానని గుర్తు చేశారు. చొప్పదండి నియోజక వర్గప్రజల సేవలో తాను ముందుంటానని తెలిపారు. త్వరలో నియోజకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమపథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అధ్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, రామడుగు అధ్యక్షులు కర్బార్, గంగాధర అధ్యక్షులు కోల అశోక్, కొడిమ్యాల అధ్యక్షులు రేకుల పల్లి, రవీందర్ రెడ్డిమల్యాల అధ్యక్షులు నేరేళ్ల శ్రావణ్ రెడ్డి, బోయినిపల్లి అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బిజెపి లీగల్ సెల్ హైకోర్టు నాయకులు తుమిడి మహేందర్, బిజెపి కొడిమ్యాల నాయకులు కాయిత అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో తెలంగాణను నాశనం చేస్తున్నారు

**- బిజెపి భరోసా యాత్రలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ చెప్పేది ఒకటి.... చేసేది ఒకటని, లెక్కలేనన్ని హామీలిచ్చి వారు జూట మాటలతో తెలంగాణ జనాన్ని, రాష్ట్రాన్ని కేసీఆర్ నాశనం చేస్తున్నడని బిజెపి నేత మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ విమర్శించారు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మానకొండూరు నియోజకవర్గ ప్రజాగోస - బిజెపి భరోసా యాత్ర కార్యక్రమం ఆదివారం కేశవపట్నం మండలంలోని పలు గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పలు గ్రామాల్లో బిజెపి జెండా ఆవిష్కరణ జరిపి ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో ప్రసంగించి మాట్లాడుతూ..... తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, ఉద్యమకారులను ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కి కేసీఆర్ రాజ్యమేలుతోందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ హామీలు, వాగ్ధానాలు కోటలు దాటుతాయని కానీ ఆచరణలో అమలు చేసింది ఏమి లేదన్నారు. ఉద్యమంలో తనతో ఉన్నవాళ్ళకు న్యాయం చేయలేనోడు.... తెలంగాణ ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు...?? తెలంగాణ ఉద్యమంలో తనతో ఉన్న ఉద్యమకారులను అణగదొక్కి తెలంగాణ వ్యతిరేకులను ప్రభుత్వంలోకి తీసుకుని టిఆర్ఎస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. నేటికి అమరవీరులకు ఏలాంటి న్యాయం చేయలేదన్నారు. నేటి అధికార కాంక్షతో అడ్డదారుల్లో గెలవడానికి ప్రజల ఓట్ల కోసం ఉద్యమం చేస్తున్న ఏకైక పార్టీగా టిఆర్ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఎమ్మెల్యే రసమయి నియోజకవర్గానికి ఏం చేసాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కాచాపూర్ గ్రామంలోని పిహెచ్సిని కూలగొట్టి రైతు వేదిక నిర్మించడం, గద్దపాకలో మహిళా సంఘం భవనం కూల్చడం, దౌర్జన్యంగా ఆ స్థలాలను ఇతర కార్యక్రమాలకు వాడుకోవడం అభివృద్ధి అంటారా.... అని ఆయన ప్రశ్నించారు. కొత్తగట్టు, మొలంగూర్ గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్‌లకు ఇండ్ల స్థలాలను సేకరించి ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయకపోవడం ఎమ్మెల్యే రసమయి పని తీరుకు అద్ధం పడుతుందని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ఎద్దేవా చేశారు. త్వరలోనే మోదీ ప్రభుత్వాన్ని తెలంగాణలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ ర్యాలీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కల్లెం వాసుదేవ రెడ్డి, గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న, జయచందర్, అజయ్ వర్మ, జిల్లా ఉపాధ్యాక్షులు వెంకట రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్లేశం, జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా ఆఫీస్ సెక్రటరీ మాడుగుల ప్రవీణ్; మీడియా కన్వీనర్ కటకం లోకేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు చల్ల ఐలయ్య, కేశవపట్నం ఎంపిటిసి సభ్యులు అనిల్, లింగాపూర్ ఎంపిటిసి అంతం లతా రాజిరెడ్డి, కొయ్యడ అశోక్, ఎలుకపల్లి సంపత్, కుమార్, నరేష్, జగ్గారెడ్డి, సాగర్, గౌరవేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సమన్వయంతో సింగరేణి అభివృద్ధి

**- ఓసిపి 3 గని మెనేజర్ డి.రమేష్**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో ఉత్సాహపూరిత వాతావరణంలో పని చేయడం వల్లనే సింగరేణి అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని రామగుండం ఓసిపి 3 గని మెనేజర్ డి.రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఓసిపి 3 గని ఆవరణలో జరిగిన ఉత్తమ సూపర్ వైజర్ మాదాసి రామ్మూర్తి అభినంద కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సూపర్ వైజర్లు సంస్థకు అత్యంత కీలకమైన వ్యక్తులని కొనియడారు. కార్మికులకు, అధికారులకు మధ్య వారధిగా నిలబడి రక్షణ, ఉత్పత్తి, లక్ష్య సాధనకు పని చేయడం అవసరమని అన్నారు. సూపర్ వైజర్లకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని, సమర్ధులకు గుర్తింపు తప్పక లభిస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో పని చేసే అవకాశం లభించడం గొప్ప ఆనందాన్ని కలిగిస్తుందని, దేశంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతి కలిగిన సింగరేణి సంస్థలో పని చేయడం మనకు గర్వకారణమని వెల్లడించారు. ఉత్తమ సూపర్ వైజర్‌గా ఎంపికైన హెడ్ ఓవర్ మెన్ మాదాసి రామ్మూర్తిని పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మైనింగ్ సిబ్బంది సహోదరులు స్వీట్లు తినిపించి, సంబురాలు జరుపుకున్నారు. చల్లా రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓసిపి 3 అధికారులు ఆర్.రమేష్, భరత్ కుమార్, ఎం.శ్రీనివాస్, కత్రేషన్, మనోజ్‌కుమార్, ఆర్.పాపయ్య, టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ బేతి చంద్రయ్య, ఆకుల రాజయ్య, మైనింగ్ స్టాఫ్ నాయకులు డి.శ్రీనివాస్, మల్లారెడ్డి, డి.మొగిలి, శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్, సిరికొండ శ్రీకాంత్, బండ క్రిష్ణ, రిలేడి ఆపరేటర్లు వెంకటేశ్వర రెడ్డి, వెంకటస్వామి, ఘని, బీమయ్య, మాధవ రావు, బొమ్మక వెంకటేశ్వర్లు, ఉస్మాన్ బేగ్ తదితరులున్నారు.

# బాస్కెట్ బాల్,లాంగ్ టేన్నిస్ పోటీల నిర్వహణకు సర్క్యులర్

**- ఆర్జీ3లోని అధికారుల నిర్లక్ష్యంతో రెండు కోర్టులులేవు**

**- అసంపూర్తిగా బాస్కెట్ బాల్ కోర్టు, అతిగతిలేని లాంగ్‌టేన్నిస్ కోర్టు**

**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా ఆయా ఏరియాలోని పని చేస్తున్న కార్మిక క్రీడాకారులకు సంస్థ లెవల్‌లో పోటీలను నిర్వహించాలని స్పోర్ట్స్ మేనేజర్ గత నెల 28న సర్క్యులర్ విడుదల చేశారు. అయ్యితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని (రాణిరుద్రమ దువి క్రీడా ప్రాంగణంలో) సంస్థలోని కార్మిక క్రీడాకారులకు బాస్కెట్ బాల్,లాంగ్ టేన్నిస్ పోటీల సెప్టెంబర్ 29,30 తేదిల్లో రెండు రోజల పాటు నిర్వహణకు సర్క్యులర్‌ను స్పోర్ట్స్ మేనేజర్ విడుదల చేయ్యడం క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ ఇక్కడ ఏరియాలోని కార్మిక క్రీడాకారులే కాదు సంస్థలోని క్రీడాకారులు గమనించాల్సి విషయం ఏంటంటే ఈ రెండు పోటీల్లోని క్రీడాల్లో ఒకటి బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం అసంపూర్తిగా ఉండగా, ఇంకొక్కటి లాంగ్‌టేన్నిస్ కోర్టు అతిగతి లేదు, దీంతో ఈ ఏరియాలోని కార్మికులే కాదు వివిధ ఏరియాల నుంచి వచ్చే కార్మికులందరు కలిసి ఎక్కడా ఆడుతారోనని పలువురు కార్మికులతో పాటు వివిధ కార్మిక యూనియన్ సంఘాల నాయకులు అధికారుల అలసత్వంకు, గెలిచిన గుర్తింపు సంఘం నాయకుల క్రీడాకారుల సంక్షేమంకు చేసిన కృషిని వేలెత్తి చూపుతున్నారు. ఇది ఇలా ఉంటే గత సంవత్సరం కూడా స్పోర్ట్స్ మేనేజర్ విడుదల చేసిన సర్క్యులర్ క్రీడాల క్యాలేండర్‌లో బాస్కెట్ బాల్, లాంగ్‌టేన్నిస్ పోటీల నిర్వహణే ఉండగా అప్పుడు పక్కనున్న ఆర్జీ2 ఏరియాలోని క్రీడా ప్రాగంణంలో పోటిలు నిర్వహించారు. అయ్యితే అప్పట్టి నుంచి ఆర్జీ3 ఏరియాలోని ఈ రెండు కోర్టులు నిర్మాణం చేస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని, ఈ ఏరియాలోని అధికారుల అలసత్వం, గెలిచిన గుర్తింపు సంఘం నాయకుల క్రీడాకారుల సంక్షేమంకు చేసిన కృషిని చూస్తే, కార్మిక క్రీడాకారులకు కల్పించాల్సి కనీస వసతులు ఏవిధంగా ఉన్నయో ఇట్టే అర్ధమైతుందని ఆరోపణలు వస్తున్నాయి, అదే విధంగా గెలిచిన గుర్తింపు సంఘం నాయకులు కార్మిక క్రీడాకారుల పక్షాన ఏవిధంగా పని చేస్తున్నారో ఇట్టే ఆర్థమైతుందని వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. స్పోర్ట్స్ నిర్వహణకు నెల రోజులు గడువులో ఈ రెండు కోర్టు నిర్మాణలను సంబంధిత అధికారులతో పూర్తి చేయించాల్సిన బాధ్యత గుర్తింపు సంఘం నాయకులపై ఉంది. అదే విధంగా పూర్తి చేయ్యాల్సిన బాధ్యత కూడా ఆర్జీ3 యాజమాన్యంపై ఉంది మరీ ఏం చేస్తారో.? ఏరియాలో ఉన్న వివిధ కార్మిక సంఘాల నాయకులు అసంపూర్తిగా బాస్కెట్ బాల్ కోర్టు, అతిగతిలేని లాంగ్‌టేన్నిస్ కోర్టుల ఏర్పాటుకు ఏం విధంగా డిమాండ్ చేసి సాధిస్తారో చూడాలి.



# నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**- జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామ పరిధీలోని రంగమ్మపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అసంపూర్ణంగా ఉన్న అర్ అండ్ బి రోడ్డు త్వరగా పూర్తి చేయాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని కోరారు. వారు స్పందిస్తూ అర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం పరిశీలించి మాట్లాడుతూ..... రంగమ్మపల్లి నుండి కరీంనగర్ వరకు 33 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం అర్ అండ్ బి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. గత కొంతకాలంగా రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చాలా సార్లు అధికారులకు వివరించినప్పటికి కూడా వారు స్పందించలేదని వారు గుర్తు చేశారు. అర్ అండ్ బి అధికారులకు జడ్‌పిటిసి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం జరగాలని వారి ఆదేశాలు జారీ చేశారు. రంగమ్మపల్లి, జగ్గయ్యపల్లి గ్రామంలో ఇరుపక్కల సైడ్ డ్రైనేజీ త్వరగా నిర్మాణం చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపల్లి ఉప సర్పంచ్ హైమాశంకర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ నాయకులు రాజేందర్, మహేందర్, కుమార్ పాల్గొన్నారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే దళిత బంధు పథకం

**- ఎమ్మెల్యే చెన్నమనేని**



**చందుర్తి, ప్రభాతవార్త :** దళితుల జీవితాల్లో వెలుగు నింపడమే దళితబంధు పథకం లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ప్రశాంత్ అనే యువకుడికి దళిత బంధు పథకం కింద 10 లక్షల రూపాయలు మంజూరు కాగా సూపర్ మార్కెట్‌ను ఏర్పాటు చేయగా ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లో దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దశలవారీగా అన్ని గ్రామాల్లోని దళితులకు దళితబంధు పథకాన్ని అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో దళితబంధు పథకం యూనిట్ల నిధులు పెంచారని గుర్తు చేశారు. గ్రామాల్లోని ప్రజల మౌళిక వసతుల కోసం నిధుల మంజూరుకు కృషిచేస్తామన్నారు. గ్రామాల్లోని విద్య, వైద్యం సంక్షేమ పథకాలు వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. మర్రిగడ్డ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, పెన్షన్లు, అంతర్గత రహదారులు, కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబుకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఇటీవల అకాల వర్షానికి జోగాపూర్, గుడిపేట గ్రామాల్లో దెబ్బతిన్న గృహాలను పరిశీలించి నష్టపరిహారం అందేవిధంగా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచులు నేతికుంట జలపతి, మ్యాకల పర్శరాములు, ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, సింగిల్విండో చైర్మన్‌లు పొన్నాల శ్రీనివాసరావు, జలగం కిషన్‌రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు దప్పుల అశోక్, బైరగోని రమేష్, దుమ్ము అంజయ్య, లింగంపల్లి సత్తయ్య, దారం బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం పాటుపడతాం

### - ఆధ్య ఫౌండేషన్ అధినేత మోహన్

**చందుర్తి, ప్రభాతవార్త :**

పేదల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతామని, గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆధ్య ఫౌండేషన్ అధినేత డాక్టర్ మోహన్ గోలి అన్నారు. చందుర్తి మండలం జోగాపూర్, గుడిపేట గ్రామాల్లో ఇటీవల భారీ వర్షానికి దెబ్బతిన్న గృహాలను ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పూర్తిస్థాయిలో దెబ్బతిన్న 30 గృహాల బాధితులకు 25 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు దెబ్బతిన్న గృహాల బాధితులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహాల నివేదికను ప్రభుత్వానికి అందజేసి ఆర్థికసాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్థికసాయం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగావకాశాల కల్పనకు కృషిచేస్తామన్నారు. వర్షం బాధితులకు అండగా నిలిచిన మోహన్ గోలిని మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, వేములవాడ కౌన్సిలర్ గోలి మహేష్, స్థానిక సర్పంచ్ మ్యాకల పర్శరాములు, ఉపసర్పంచ్ గంట మల్లేశం, నాయకులు ముకుందం, మనోహర్, నాగం గణేష్, పల్లి శంకర్‌గౌడ్, ఇమామ్, రాములు, ఆధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

### -భక్తులకు అన్నదానం

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కుంకుమ పూజ కార్యక్రమంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. 1989వ సంవత్సరంలో మొదలైన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రస్తుతం 33 మందితో కులమత బేధాలు లేకుండా ఐక్యంగా ప్రతి సంవత్సరం గణపతి విగ్రహం ప్రతిష్టించి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోచంపల్లి రాజు, ఉపాధ్యక్షులు బత్తుల నర్సింలు, కార్యదర్శి నిమ్మల కిషన్, ప్రత్యేక సలహాదారులు చింతల పోచయ్య, బొమ్మనవేని సత్తయ్య, సుధాకర్‌రెడ్డి, గౌరవ సభ్యులు మిట్టపల్లి లక్ష్మీనారాయణ, వరుస కృష్ణహరి, వంగాల రవీందర్, ఉల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జోగాపూర్ గ్రామానికి చెందిన ప్రౌడ్ ఆఫ్ జోగాపూర్ విలేజ్ పక్షం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రౌడ్ ఆఫ్ జోగాపూర్ వాట్సాప్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మోహన్ గోలి, జడ్పీటీసి నాగం కుమార్, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సుమారుగా 50 మంది వరకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎడ్ల కిషన్, చందుర్తి ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ, డాక్టర్ పావని, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎంపీటీసీలు మ్యాకల గణేష్, సర్పంచ్‌లు నేతికుంట జలపతి, లింగంపల్లి కరుణాకర్, సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, ప్రౌడ్ ఆఫ్ జోగాపూర్ విలేజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాసేవకు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**

ప్రజా సేవలో నిమగ్నమైన చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్‌ను ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డా.నరేంద్ర పన్నీరు ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా డా.నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ జడ్పీటిసి నాగం కుమార్ సామాజిక బాధ్యతతో మండలంలో నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తూ ప్రజాసపేవలో నిమగ్నమయ్యారన్నారు. మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. అలాగే చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్‌ను కూడా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ సర్పంచి నేతికుంట జలపతి, ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తీక్, గడ్డం రవి, వోలవేని తిరుపతి, భాను, నాయకులు దారం బాల్‌రెడ్డి, మార్త సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మహాదేవ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూదరి శివ గౌడ్, పూదరి రేణుక, ఉత్సవ కమిటి ప్రతినిధులు, మహాదేవ్ యూత్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లె శంకర్ జీవితం ఆదర్శనీయమైనది

**రుద్రంగి, ప్రభాతవార్త :**

అల్లె శంకర్ సహజ కవి అని, ఆయన మరణం తీరని లోటని, ఆయన జీవితం సాహిత్యం పాఠ్యాంశంగా రావాల్సిన అవసరముందని రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసరవేణి పర్శరాములు అన్నారు. ఆదివారం నాడు అల్లె శంకర్ కుటుంబాన్ని డాక్టర్ వాసరవేణి పర్శరాములు పరామర్శించారు. శంకర్ సతీమణి అల్లె లక్ష్మి, కుమారుడు మహేశ్‌లను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లె శంకర్ పరమపదించినా ఆయన రచనల్లో ఆయన ఆలోచనలు బతికే ఉంటాయన్నారు. కోటిగీతాలు, బతుకు పదాలు, పుస్తకాలను శంకర్ రాశారని వాటిపై విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయని పర్శరాం అన్నారు. ఈ కార్యక్రమంలో రచయితలు శివాల భక్తర్, నారంభట్ల శ్రీచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బస్టాండ్ ప్రాంతంలో హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు భూమిపూజ చేశారు. మండల పరిషత్ నిధులు రూ. లక్షతో ఏర్పాటు చేసే హైమాస్ లైట్‌కు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటిసి నాగం కుమార్, సర్పంచి నేతికుంట జలపతి, ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విధులు సక్రమంగా నిర్వహించని కేర్ టేకర్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ అనుబంధంగా పనిచేసే హాస్టల్‌లో స్టడీ అవర్స్ నడవడం లేదని దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హాస్టల్ విద్యార్థినులు తెలిపారు. స్టడీ అవర్స్ లేనందున విద్యార్థులు నష్టపోయారని తిరిగి తమకు కూడా ఇదే ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. రాత్రి వేళ్ళల్లో సక్రమంగా విధులు నిర్వహించడం లేదని దీంతో తాము స్టడీ అవర్స్‌కు నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే స్టడీ అవర్స్ జరిగేలా చూడాలని జిల్లా అధికారులను కోరుతున్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని అన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

### -- మండల కాంగ్రెస్ అధ్యక్షులు

**వీణవంక, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంచిన విద్యుత్ చార్జీలు, పేద, మధ్య తరగతి ప్రజల నడ్డీ విరిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. చార్జీలు తగ్గించనట్లయితే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంలో స్థానిక ఆర్‌డివో ఆఫీస్ ముందు యుఎస్‌పిసి ఉపాధ్యాయుల సంస్థ సామూహిక నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ తదితరులు మద్దతు తెలిపారు.

# దాతల సహకారంతో నిరుపేదలకు అండగా ఉంటాం

**-- దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

దాతల సహకారంతో నిరుపేద ప్రజలకు అండగా ఉండి ఆదుకుంటానని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15 వార్డుకు చెందిన కండే సుమలతకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించగా భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్ని భార్యను పిల్లలను పట్టించుకోలేక సుమలత ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోగా బ్రెయిన్ కు నాలుగు ఆపరేషన్లు కాగా కుటుంబం పోషణ, పిల్లల చదువులు భారం కాగా ఇబ్బందిగా మారడంతో జమ్మికుంట పట్టణానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) దృష్టికి వారి దీన పరిస్థితిని తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన ఆ పిల్లల చదువు కోసం జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ అధినేత వై. సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్ళగా పిల్లలను చదివించుటకు ఒకటో తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించేందుకు పెద్ద మనసుతో ముందుకొచ్చారు. అలాగే పిల్లల స్కూల్ యూనిఫాంల కోసం నీలకంఠ షాపింగ్ మాల్ అధినేత నాగుల వేణుగోపాల్‌కు తెలుపగా పిల్లలకు ఇద్దరికి ఒక్కొక్కరికి రెండు జతల బట్టలు పెద్ద మనసుతో ఇచ్చారు. అలాగే డిస్కౌంట్ ఫ్యాక్టరీ మెన్స్ రెడీమేడ్ డ్రెస్సెస్ కిట్టు ఇద్దరి పిల్లలకు స్కూల్ నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, బ్యాగ్స్, షూ రెండు జతలు పెద్ద మనసుతో ఇచ్చారు. ఇదిలాగ ఉండగా నిరుపేద ప్రజలకు మానవత్వంతో సేవా కార్యక్రమాలు చేస్తున్న దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్(ప్రభు) ను పలువురు అభినందించారు. హాట్సాఫ్ టు ప్రభు అని అభినందనలు వెల్లువిరుస్తున్నాయి.



## మోత్కులగూడెంకు చెందిన పోలీస్ దంపతులకు సన్మానం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పనిచేసే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పోలీస్ దంపతులు ఆకుల సతీష్, స్వప్నలకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ సమక్షంలో ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డాక్టర్ నరేంద్ర పన్నీరు వారిని కలిసి శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ... వీరి సేవలు అమోఘమని పోలీసులుగా విధులు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతతో ఎంతో మందికి సహాయం అందిస్తున్నారని, సతీష్ కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్‌గా ముందుండి లాక్‌డౌన్ కారణంగా ఉపాధీ కోల్పోయిన పేదవారికి బియ్యం, నిత్యావసర సరుకులు అందించారని అన్నారు. స్వప్న షీ టీంలో పనిచేస్తే 50000పైగా మహిళలకు అవర్నెస్ అందించారని కొనియాడారు. ఉపాధ్యక్షులు కుమార్ మంచికట్ల మాట్లాడుతూ...... ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ కూడా సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా సేవ చేసేవారికి సేవ చేసే సామర్థ్యం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డాక్టర్ నరేంద్ర పన్నీరు, ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తీక్, వోలవేని తిరుపతి పాల్గొన్నారు.



## జాతీయ చేనేత ఐక్యవేదిక యువజన కార్యదర్శిగా మల్లేశం

*మల్యాల, ప్రభాత వార్త:*

జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటిలో జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన గాజుల మల్లేశంకు అవకాశం లభించింది. ఈ మేరకు గాజుల మల్లేశంను తెలంగాణ జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా నియమిస్తూ ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జాతీయ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు కమిటి సభ్యులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. కాగా చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణ సంక్షేమంకై కమిటి సూచనల మేరకు అందుబాటులో నిరంతర సేవలు అందిస్తామని మల్లేశం పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ రమణ బర్త్ డే సందర్భంగా కొండగట్టులో నాయకుల పూజలు

*మల్యాల, ప్రభాత వార్త:*

సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ ఎల్. రమణ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మల్యాల మండలం టిఆర్ఎస్ నాయకులు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంకు వెళ్ళి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతారం సింగిల్‌విండో చైర్మన్ సాగర రావు, కొండగట్టు ఆలయ డైరెక్టర్ జున్ను సురేందర్, నాయకులు మంద తిరుపతి, కోటేశ్వర్ రావు, ఆగంతపు వంశీధర్, మల్యాల దేవయ్య, ఉడుత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నూకపల్లిలో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగల పట్టివేత

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం నూకపల్లి నుండి జగిత్యాలకు ఆదివారం తెల్లవారుజామున అక్రమంగా బొలెరో వ్యాన్‌లో టేకు దుంగలను రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకొని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఈ మేరకు ఓబులాపూర్ అటవీ సెక్షన్ అధికారి టి. రత్న వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బొలెరో వ్యాన్‌లో 50టేకు దుంగలను రవాణా చేస్తున్న వ్యాన్ డ్రైవర్ అబ్దుల్ షకీల్, సయ్యద్ ఫయాజ్, ఎస్‌కె ఇర్ఫాన్‌ల కేసు నమోదు చేసినట్లు సెక్షన్ అధికారి రత్న తెలిపారు.




## వరసిద్ధ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట ఆర్‌ఓబి పక్కన గల



వరసిద్ధి వినాయక ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బచ్చు భాస్కర్, జమ్మికుంట మండల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు జి. రాజమౌళి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద రాజు, ఉత్సవ కమిటి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

అబాది జమ్మికుంటకు చెందిన పొడేటి శ్రీనివాస్ వృత్తిరీత్యా ఇంటికి



పెంటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడగా శ్రీనివాస్ వి రెండు కాళ్ళు విరిగాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బాధితుని ఇంటికి వెళ్ళి శ్రీనివాస్‌ను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అండగా మేమున్నామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, పొడేటి అనిల్, పంజాల అనిల్, జక్కే ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్‌లో గణేష్ మండపంలో అన్నదానం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ యువసేన భక్తులు మాట్లాడుతూ.... గత 16 సంవత్సరాలుగా గ్రామంలోని ప్రజలందరూ సల్లంగా ఉండాలని ఆ దేవున్ని ఆశీస్సులు తమకు ఎప్పుడు ఉంటాయని నమ్మకంతో ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాడికల్ ముదిరాజ్ సంఘం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు తాడికల్ గ్రామ భక్తులతో పాటు అధిక సంఖ్యలో చుట్టుపక్క గ్రామాల భక్తులు పాల్గొన్నారు.





ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# గణనాథుడికి ఘనమైన పూజలు..

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని నౌగాంబస్తిలోని శివశంకర్ గణేష్ మండలి వద్ద ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి కాలనీవాసులకు, భక్తులందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల సుజాత, మామిడాల మమత, కమిటి సభ్యులు సత్యనారాయణ, కాలనీ వాలసులు తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తులు భక్తిశ్రద్ధతో నిర్వహిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని వాడవాడల వెలిసిన గణేష్ మండపాలలో గణేశుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. సాయినివాడలో నెలకొల్పిన శివసాయి గణేష్ మండలి వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వీటితో పాటు పలు కాలనీలో కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## జర్నలిస్టుల ఫోరం ప్లీనరికి హాజరైన జిల్లా జర్నలిస్టులు

**ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త**

తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మొదటి ప్లీనరీ సమావేశాన్ని ఆదివారం కరీంనగర్‌లోని టీఎన్‌జీవో ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టులు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా మున్నూరు కాపు జర్నలిస్టుల అధ్యక్షుడు గుమ్ముల అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో జిల్లాలోని మున్నూరు కాపు జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సమావేశంలోని మున్నూరు కాపులు జర్నలిస్టులు ఒకే వేదిక మీదికి రావడం శుభపరిణామం అని అన్నారు. ఈ ప్లీనరీలో జర్నలిస్టుల సమస్యలను చర్చించారు. రానున్న రోజులోలన మున్నూరు కాపు జర్నలిస్టుల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్లీనరని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మరియు రోడ్లు భవనాల చైర్మన్ మెట్టి శ్రీనివాస్, తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, సీనియర్ జర్నలిస్టులు, నిర్మల్ జిల్లాకు చెందిన మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా కోశాధికారి పుప్పాల శేఖర్, ఉపాధ్యాయుడు సిరిపురం నాగరాజు, గౌరవ కార్యవర్గ సభ్యులు పూసల పోషెట్టి, కున రాజు, సుతారి శంకర్, రాజేష్, మహేష్, రిత్విక్, మొగిలి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

**లక్ష్మణచాంద,ప్రభాతవార్త**

మండలంలోని కనకాపూర్ గ్రామంలో నూతన దుర్గామాత ఉత్సవ కమిటి ఆదివారం రోజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో గత 20 సంవత్సరాల నఉండి దుర్గామాత ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మేకల రాజేంధర్ యాదవ్ (మాజీ సర్పంచ్), ఉపాధ్యక్షులుగా మట్టేరి మధుసుదన్, కోశాధికారి మంద జనార్ధన్, ప్రధాన కార్యదర్శి శెర్ల చంద్రయ్య, కార్యదర్శి జైల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మిగతా 33 మంది సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అద్యక్షులు కొరుకొప్పుల రాజాగౌడ్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య

**లోకేశ్వరం, ప్రభాతవార్త**



ఆర్థిక ఇబ్బందులతో రైతు పరుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం రోజు లోకేశ్వరం మండలంలోని నగరొ తండా గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం లోకేశ్వరం మండలంలోని నగర్ తండా గ్రామానికి చెందిన రైతు ఆడె గణేష్ (45) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మృతుడికి వ్యవసాయ భూమి, కౌలుకు ఐదు ఎకరాల భూమిని తీసుకుని అట్టి భూమిలో పత్తి, మొక్కజొన్న, వరి పంట వేశాడు. అధిక వర్షాల కారణంగా పంటనష్టం ఏర్పడి ఆర్థిక ఇబ్బందులు భరించలేక జీవితం మీద విరక్తి చెంది ఆదివారం రోజు ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య ఆడె జమున భాయ్, ఒక కుమారుడు, ఒక కూతురు కలరు. కుటుంబ పెద్ద మరణించడంతో వారు కన్నీటి పర్యంతమయ్యారకు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయికుమార్ తెలిపారు.




## ఖానాపూర్‌లో 240 గ్రాముల గంజాయి స్వాధీనం

**ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఆర్టిసి బస్టాండులో అనుమానస్పందంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులో తీసుకోగా అతని వద్ద గంగాయి లభ్యం అయినట్లు ఖానాపూర్ సీఐ అజయ్ బాబు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడెం మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన వెర్కొదా లక్ష్మణ్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం నుండి గంజాయిని తీసుకువచ్చి తెలిపారు. ఖానాపూర్ బస్టాండులో 240 గ్రాముల గంజాయిన పట్టుకుకొని ఉండగా అనుమానం వచ్చిన ఖానాపూర్ ఎస్ఐ రజనీకాంత్ అనుమానం వచ్చి విచారించారని తెలిపారు. దీంతో పొంతనలేని మాటలు చెప్పడంతో అతని వద్ద ఉన్న బ్యాగు విప్పిచూడగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్థానియ తహసీల్దార్ రాజమోహన్‌తో కలిసి పంచనామ చేసి కేసు మోదు చేసినట్లు వివరించారు. నిషేధిత గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసిన శాఖపరమైన చర్యలు తప్పవని సీఐ అజయ్ బాబు హెచ్చరించారు.

ఆదిలాబాద్ వార్త

## మైనార్టీ గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**



:కాగజ్‌నగర్ మండలంలోని గన్నారంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల బాలుర-2లో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఎ జబ్బార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని 5వ తరగతిలో 20 సీట్లు, 6వ తరగతిలో 28 సీట్లు, 7వ తరగతిలో 22 సీట్లు, 8వ తరగతిలో 16 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. కళాశాలలో హెచ్‌ఈసీ గ్రూప్‌లో 25 సీట్లు, సీఈసి గ్రూప్‌లో 16 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. సీఏ ఫౌండేషన్‌తో పాటు ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు తమ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు ఈనెల 5వ తేదీలోగా పాఠశాలలో ప్రిన్సిపల్‌ని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. గురుకులంలో చదివే విద్యార్థులకు ఉచిత భోజన వసతి, యూనిఫాం, టెక్ట్ బుక్స్, నోట్ బుక్కులు, కాస్మోటిక్స్ అందించడం జరుగుతుందని, ప్రతీ రోజు ఆటలు నేర్పబడుతాయని, ఎన్‌సీసీ సౌరక్యం ఉంటుందని, విద్యార్థులకు ప్రతీ రోజు ఆరోగ్య పర్యవేక్షణ జరుగుతుందని కావున జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రవేశం కోసం సంప్రదించాలని కోరారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రమాదేవి

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు మనిషా నివాసంలో ఆదివారం జేష్ట మాస మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను వాయిదా వేయాలి

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త**

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక తేదిని వాయిదా వేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక తేదిని వాయిదా వేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపిక కోసం జిల్లాలోని అన్ని మండలాల నుండి ఉపాధ్యాయులు ప్రతిపాదనలు తీసుకోకుండాను ఈ ఎంపిక జరిగినట్లు ఆరోపించారు. ఇది న్యాయ సమ్మేతంగా లేదని, ఉపాధ్యాయుల ఎంపికను సమంజసంగా జరిగేలా చూడాలని కోరారు. దీని కోసం జిల్లాలోని అన్ని మండలాల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక తేదిని వాయిదా వేస్తు మరో తేదిని ప్రకటించాలని కలెక్టర్‌కు, డీఈఓకు వినతిపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుభాష్, అబ్దుల్ ఖమర్, సంజయ్‌కుమార్, తలండి లక్ష్మణ్, తుకారాం, హేమాంత్ షిండే, చైతన్య కుమార్, రమేష్, శంకర్, తదితరులు ఉన్నారు.



# గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ సీఐ రవీందర్, సమావేశానికి హాజరైన హిందూ ఉత్సవ సమితి సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలో ఈనెల 9న నిర్వహించే గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలని పట్టణ సీఐ రవీందర్ అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పి కరుణాకర్ సమక్షంలో ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హిందూ ఉత్సవ సమితి సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులతో పీస్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగే కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు సమీపంలోని మున్సిపల్ పంప్ హౌజ్ వద్ద గణేష్ నిమజ్జనం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 9న గణేష్ నిమజ్జన ఏర్పాట్లు జరుగుతున్నాయని , గణేష్ మండలి సభ్యులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, గణేష్ మండలి సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సాగర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సిందం శ్రీనివాస్, సభ్యులు, గణేష్ మండలి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



నవోదయ ప్రిన్సిపల్ చక్రపాణి

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భక్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ బి. చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 2023 ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరాల కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. నవోదయ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

# జుమిడి ఆర్ట్స్ అదుర్స్...

★ తన ప్రతిభతో ప్రముఖుల చిత్రాలు గీస్తున్న ఆర్ట్స్ కళాకారుడు
★ ఔరా అనిపించుకుంటున్న సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలు..



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

పెన్సిల్ చేతపట్టుకొని ఒక ఆకారాన్ని పేపర్‌పై ఆవిష్కరించడం ఎంతో కష్టం... ఉన్నది ఉన్నట్లు అందంగా ఒక తెల్లకాగితంపై గీయాలంటే చాలా ప్రతిభ ఉండాలి... ఆ ప్రతిభకు అద్భుతం అనే పదం కూడా చిన్నబోతుంది... కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జుమిడి శ్రీనివాస్ తన ఆర్ట్స్ కళతో ఆ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తు పెన్సిల్ సహకారంతో విభిన్నమైన చిత్రాలు గీస్తు పలువురి మన్ననలు పొందుతున్నాడు... కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ జుమిడి పెన్సిల్ సహాయంతో వేసిన ఆర్ట్స్ ప్రముఖ హీరోల చిత్రాలు ఔరా... అనిపించుకుంటున్నాయి. ఆర్ట్స్‌కళాకారుడు శ్రీనివాస్ తన మనసులోని భావాల ద్వారా విభిన్న రీతిలో ఉన్న ప్రముఖుల చిత్రాలను గీస్తున్నాడు. ప్రముఖ సినీ హీరోలు రామ్, సూర్య,రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నది ఉన్నట్లుగా గీయడంతో పాటు తన చిత్రాన్ని తానే గీచాడు. చిన్నప్పటి నుండి తనకు ఆర్ట్స్ అంటే ఎంతో ఇష్టమని తాను పెన్సిల్ సహాయంలో ఆర్ట్స్ ఎలాంటి చిత్రాన్నైనా వేస్తానని చెబుతున్నాడు శ్రీనివాస్. తాను గీచిన ప్రముఖులు చిత్రాలు సామాజిక మాధ్యమాలు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రాంలలో ప్రచారం చేయడంతో చూపరులను ఆకట్టకుంటున్నాయి. పెన్సిల్ సహాయంతో అద్భుతంగా చిత్రాలు గీస్తున్న జుమిడి శ్రీనివాస్ పలువురు ప్రశంసిస్తున్నారు.



జుమిడి శ్రీనివాస్






కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



పరశురాంను పరామర్శిస్తున్న జర్నలిస్టులు

## వార్త ఉమ్మడి జిల్లా బ్యూరోను పరామర్శించిన జర్నలిస్టులు

రెబ్బెన, ప్రభాతవార్త

వార్త దినపత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో పరశురాం తమ్ముడు భూక్య ఇందల్ శనివారం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్, అక్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్‌లు ఆదివారం రెబ్బెనలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. వీరి వెంట వార్త కాగజ్‌నగర్ ఆర్సీ ఇంఛార్జి షఫీ ఉల్ల బేగ్, జర్నలిస్టులు శంకర్, ప్రసాద్‌గౌడ్, రాందాస్, తదితరులు ఉన్నారు.



పింఛన్ గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎంపీపీ మల్లికార్జున్

## ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని ఎంపీపీ మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిర్రకుంట,దాంపూర్,ఈదుల వాడల ,చిలాటిగూడ గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం విడుదల చేసిన పింఛన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 57 ఏళ్లు నిండిన వారికి పెన్షన్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఆసరా లేని వారికి ఈ పింఛన్ కొండంత అండగా ఉంటుందని ప్రభుత్వం గుర్తించి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భీమేష్, మహేష్,దినకర్,పార్వతి, టీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు గురుపూజోత్సవం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే గురుపూజోత్సవంను జయప్రదం చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని జడ్పిహెచ్‌ఎస్ (బాలికల) పాఠశాల ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మీషన్లు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 8,9 తరగతులలో ఇటీవల ఖాళీ అయిన రెండు సీట్లకు స్పాట్ అడ్మీషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థుల ఈనెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు పాఠశాలకు హాజరై బోనోఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ నిందితులకు ఐదు రోజుల కస్టడీ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగాల దందాకు సంబంధించి ఆగస్టు 27న అరెస్టయిన నలుగురు నిందితులకు ఐదు రోజుల కస్టడీకి తీసుకొనున్నట్లు తెలిసింది. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేర దళారుల చేతుల్లో మోసపోయిన ముంజ హరీష్ ఆత్మహత్య ఘటనలో గోపగాని మోహన్ గౌడ్, బొమ్మగాని తిరుపతి గౌడ్, గుండు రాజు, చిలకలపల్లి సతీష్ అరెస్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో వారిని విచారించేందుకు కమాన్‌పూర్ పోలీసులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా రేపటి నుంచి ఐదు రోజుల పాటు వారికి విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చినట్లు తెలిసింది.

## ఘనంగా నేత్రదాత బొంగోని రాజేశం సంస్మరణ సభ

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత బొంగోని రాజేశం గౌడ్ సంస్మరణ సభ ఆదివారం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బంధుమిత్రుల మధ్య నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొని ఫౌండేషన్ సర్టిఫికేట్, వాసన్ ఐ కేర్ సర్టిఫికేట్‌ను కుటుంబ సభ్యులకు బొంగోని లింగమూర్తి నారాయణ, సదానందం శ్రీనివాస్‌లకు అందజేశారు. శరీర దానంపై కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, నేత్రదానంపై కరుణాకర్ రెడ్డిలు వివరించారు. అవయవదానంపై టిఈఓటిబిఏ అండ్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు భీష్మచారి బంధుమిత్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు సారంగం, స్యాతం వెంకటేశ్వర్లు, సంతోష్, నవీన్, మాటేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నంది విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఉద్యమకారులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ



భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నంది విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం బోర్డ్‌ని వెంటనే ఏర్పాటు చేయాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత చదువు అందించాలని, జార్ఖండ్ ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ఇంప్లిమెంటేషన్ కార్యక్రమాలు తెలంగాణలో కూడా ఉండాలని, ఉద్యమకారులకు పెన్షన్, వడ్డీలేని రుణాలు, ఉచిత బస్ పాస్, ఆరోగ్య కార్డులు, సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా కేటాయించాలని, ఉద్యమకారులను స్వతంత్ర్య యోధులుగా గుర్తించాలని, ప్రతి ఉద్యమకారునికి 10 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు భోగ సురేష్, తొట్ల రాములు, ఆవుల కుమార్, మల్లేష్, సతీష్, రమేష్, తిరుపతి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఇటీవల మరణించిన కాసారపు వజ్రవ్వ కుటుంబాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట తెరాస గ్రామశాఖ అధ్యక్షులు మంద శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి జెఎ పోస్టుల్లో పైరవీ చేస్తున్న బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఐఎఫ్‌టియు అనుబంధ టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి జెఎ పోస్టుల్లో పైరవీ చేస్తున్న బ్రోకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టియు అనుబంధ టిజిఎల్‌బికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 177 జూనియర్ అసిస్టెంట్ (జెఎ) పోస్టులకు ఆదివారం రాత పరీక్ష జరిగిందని, ఈ పోస్టుల కోసం ఇప్పటికే పైరవీకారులు నిరుద్యోగుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతుందని, ఒక్కొక్కరి వద్ద నుంచి 20లక్షలు బేరం కుదుర్చుకున్న దళారులు సొమ్మును విడతల వారీగా చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తుందని, అభ్యర్థులకు ప్రశ్నపత్రం ముందుగానే లీక్ చేసే ప్రణాళిక రూపొందించిన దళారులు అభ్యర్థులను ఇతర ప్రాంతాలకు తరలించినట్లు ప్రచారం జోరందుకుందని, అధికార పార్టీ అండదండలతో కొంత మంది బ్రోకర్లు, పైరవీకారులు, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ వ్యవహారంపైనే సింగరేణి విజిలెన్స్ అధికారులు, పోలీసులు ఇప్పటికే మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె న్యూటెక్ గని కార్మికుడితోపాటు భూపాలపల్లికి చెందిన మరో ఇద్దరినీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతుందని, మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ స్టడీ సెంటర్ నిర్వాహకుడు 30 మంది అభ్యర్థులను రెండు రోజుల పాటు గోవాకు తరలించడం చర్చనీయాంశంగా మారిందని, వారికి కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను అందజేసినట్లు సమాచారం ఉందని, ఈ విషయాన్ని తెలుసుకున్న సింగరేణి విజిలెన్స్ అధికారులు, పోలీసులు అతని కోసం గాలింపు ముమ్మరం చేశారని, సమాచారం అందుకున్న స్టడీ సెంటర్ నిర్వాహకుడు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారు. దళారులు నిరుద్యోగుల వద్ద నుంచి లక్షల్లో వసూలు చేసి కష్టపడి చదివి పరీక్ష రాసిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, ఇప్పటికైనా చాలా సీరియస్‌గా సింగరేణి అధికారులు, సింగరేణి విజిలెన్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ బ్రోకర్లపైన కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్‌లో మరోకసారి ఉద్యోగాల విషయంలో బ్రోకర్ల దందా చేయకుండా ఉండే విధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఈదునూరి నరేష్, ఎండి.జాఫర్, తాళ్లపల్లి శ్రీనివాస్, డి.బ్రహ్మానందం, కందగట్ల సురేందర్, గౌనీ, నాగేశ్వర రావు, జి.మల్లేష్, బి.యాదగిరి, కె.నర్సయ్య, తిరుపతి తదితరులున్నారు.

## తంగళపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలం గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమావేశం సిరిసిల్లలోని గౌడ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహణ కమిటీ సభ్యులు కందుకూరి రామాగౌడ్, బండి దేవదాస్‌గౌడ్, పొన్నం లక్ష్మణ్‌గౌడ్, కోడూరు భాస్కర్‌గౌడ్, సుద్దాల శ్రీనివాస్‌గౌడ్, కొత్త సంతోష్‌గౌడ్ సమక్షంలో జరిగింది. తంగళపల్లి మండల గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా తాటిపాముల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా బండి పర్శరాంగౌడ్, గుర్రం కిషన్‌గౌడ్, కోల గంగారాంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి పర్శరాంగౌడ్, కోశాధికారిగా మంద కనకరాజు గౌడ్, నిర్వాహక కార్యదర్శిగా గున్నాల రాములుగౌడ్, సంయుక్త కార్యదర్శిగా పొన్నం శంకర్‌గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రచార కార్యదర్శిగా పాలకుర్తి అజయ్‌గౌడ్, కార్యాలయ కార్యదర్శిగా రంగు దేవేందర్‌గౌడ్, అధికార ప్రతినిధిగా కోల బాలరాజుగౌడ్, సంస్కృత కార్యదర్శిగా పొన్నం రవీందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ్ల నర్సయ్యగౌడ్, రావుల తిరుపతిగౌడ్, పొన్నం రామచంద్రం గౌడ్, బుర్ర భూమయ్యగౌడ్, బాలసాని శంకర్‌గౌడ్, తీగల దుర్గయ్యగౌడ్, మర్రిపెల్లి బాలకృష్ణగౌడ్‌లు ఏకగ్రీవంగా నియామకమయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిదుగు గోవర్ధన్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం నేతలు అభినందించి గౌడ సంఘం బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా, ఆర్థికంగా గౌడన్నలు ఎదగాలని తెలిపారు.

## మైనార్టీ హాస్టల్లో ఉచిత చర్మ వైద్య శిబిరం

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో గల మైనార్టీ బాలుర హాస్టల్‌లో ఆదివారం డాక్టర్ ఎండీ డివిఎస్ రసూల్ స్కిన్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు ఉచితంగా చర్మ వైద్య సేవలు అందించి డాక్టర్ స్వంత ఖర్చుతో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచితంగా వైద్యంతో పాటు మందులు అందించిన డాక్టర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**- అన్నదానంలో పాల్గొన్న ఎంపీపీ పడగల మానస**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వినాయ కుని వద్ద జిల్లా రెడ్డి సంఘం ప్రచార కార్యదర్శి ఎద్దుల హన్మంతరెడ్డి, దేవేంద్రల ఆధ్వర్యంలో నిత్యాన్న దానంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంఘం నేతలు వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఏసిరెడ్డి రాంరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆసాని లావణ్య, గ్రామ అధ్యక్షులు ఎద్దుల బాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ఆసాని శ్రీనివాస్‌రెడ్డి, కడారి నవీన్‌రెడ్డి, ఆసాని ప్రవీణ్‌రెడ్డి, ఎద్దుల అఖిల్‌రెడ్డి, ఆసాని జయశ్రీ, రెడ్డి కులస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మ స్థైర్యం చెబుతూ ఆర్థికసాయం చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన దుద్దెడ నర్సింహులు ప్రమాదవశాత్తూ మరణించగా కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం పేదరికంతో ఇబ్బందిపడుతున్నారని తెలుసుకున్న గొడుగు శంకర్ వారి దయనీయ పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా పలువురికి తెలియజేయడంతో స్పందించిన సోషల్ మీడియా మిత్రులు ముదిరాజ్ సోదరులు పలువురు స్పందించి పంపిన రూ.32,500, ఒక క్వింటాల్ బియ్యం ఎస్ఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఎస్ఐ ఆత్మస్థైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల రాంగోపాల్, టిఆర్ యంఎస్ రాజన్న, సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేని దేవరాజు, సోషల్ మీడియా మిత్రులు అబ్రమేణి దేవేందర్, ఉపాధ్యక్షుడు రంజాన్ రాజలింగం, పిట్ల విఠల్, బీకోడు నర్సింలు, దాసరి శ్రీనివాస్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలిగా మూల సరోజన

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని రెడ్డి సంఘం మహిళా అధ్యక్షురాలిగా మాజీ జడ్పీటీసీ మూల సరోజనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన మహిళా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిలో అద్యక్షురాలిగా మూల సరోజన, ఉపాధ్యక్షులుగా పెంద్రు మణెమ్మ, బెల్లంకొండ శ్రీలత, చిదురాల శైలజ, సహాయ కార్యదర్శులుగా మిరియాల విజయ, పెంద్రు రమ, ముసిపట్ల సులోచన, ఎక్కేటి జానకి, కోశాధికారిగా బిల్ల ఉమ, సాంస్కృతిక కార్యదర్శులుగా పోరెడ్డి రజిత, ఎక్కేటి ప్రత్యూష, కార్యవర్గ సభ్యులుగా కరెడ్ల స్వప్న,చిదురాల సుమలత, పెంద్రు శృతి, పెసర సుజాత, ఎక్కేటి పద్మ, కంది బాలామణి, తిప్పర్తి కమల, శీలం రమ్య, వాసువాల రమాదేవి, కొమ్మడి శ్యామల ఎన్నికైనారు. బయ్యపు మురళీధర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి బెల్లంకొండ రవిందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రుపట్ల రమణకుమార్‌రెడ్డి , కోశాదికారి బెల్లంకొండ గిరిధర్‌రెడ్డి, మారం సత్యనారాయణరెడ్డి, మాచిరెడ్డి రాజిరెడ్డి, ఎలుకొరి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి

### చొప్పదండి సిఐ గోపతి రవీందర్

*రామడుగు, ప్రభాతవార్త:*



గణేష్ మండప నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని చొప్పదం సిఐ గోపతి రవీందర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణేష్ మండపం నిర్వాహకులు మత విద్వేషాలకు దూరంగా ఉండాలని, ప్రతి గ్రామంలోని మండప నిర్వాహకులు స్థానిక పోలీసు యంత్రాంగం కల్పించిన ఆన్‌లైన్‌లో సంఘాల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. యువకులు నిమజ్జన వేడులలో డిజె చప్పుడు లేకుండా భక్తిశ్రద్దలతో ఊరేగింపులో పాల్గొనాలని, చిన్నపిల్లల చెరువుల వద్దకు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె అంజయ్య, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## రెండోసారి ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రామగల్ల సురేష్

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



పెద్దపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ రెండవ మహాసభను విజయవంతంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రామిక భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్రం కార్యదర్శి తాళ్ల నాగరాజు ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ప్రకటించడం జరిగింది. అందులో కాల్వశ్రీరాంపూర్ మండలానికి చెందిన రామగల్ల సురేష్ రెండవసారి ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ ఎన్నికల సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రాయితీ పాసుల శిభిరం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

నేడు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో దివ్యాంగులకు సంబందించిన తెలంగాణ ఆర్టీసి రాయితీ పాసుల శిబిరం నిర్వహించనున్నట్లు నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్ బాబునాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఆర్టీసి అందించే రాయితీ పాస్‌లు ఈ శిబిరంలో ఇవ్వబడుతాయని ఈ అవకాశాన్ని జిరాక్స్, ఒక ఫోటో తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరం ఏర్పాటుకు దివ్యాంగుల మండల అధ్యక్షుడు చొరవ తీసుకున్నట్లు అదేవిధంగా బస్సుపాస్ కోఆర్డినేటర్ దేవేందర్ శిబిరం నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## వీరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకుడు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



రాజీవినగర్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన మిర్యాల వీరమ్మ కుటుంబాన్ని టిఆర్ఎస్ నాయకుడు కల్లూరి మధు అదివారం పరమర్శించారు. ఈ సందర్భంగా వారి కుటంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. 25కేజిల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, బాలయ్య, వీరబదియ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన బ్రహ్మకుమారీస్

*నర్సంపేట, సెప్టెంబర్4, ప్రభాతవార్త*



స్థానిక బ్రహ్మకుమారీస్ కేంద్రంలో టీచర్స్‌డేను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలల నుండి ఒక టీచర్‌ని సన్మానిస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో బ్రహ్మకుమారీస్ కల్పన అక్కయ్య మాట్లాడుతూ భావిభారత నిర్మాణ కర్తలు సమాజం అనే దేవాలయంలో ఉపాధ్యాయులే మంచి పురోషితులు అని వర్ణిస్తూ వీరు ఒక అక్షరం కార్మికులని తెలియజేశారు. టీచర్స్‌పైన చాలా గొప్ప బాధ్యత ఉంటుంది. టీచర్ విద్యార్థులకు తమ యొక్క పాఠాలను బోధిస్తూనే జీవిత పాఠాలను కూడా తెలియజేయాలని సూచనలను ఇచ్చారు. వారి వ్యక్తిత్వంద్వారా వ్యవహారం ద్వారావిద్యార్థులను చాలా ప్రభావితంచేస్తూ ఉంటారు. టీచర్లనే విద్యార్థులు అనుకరిస్తూ ఉంటారని తెలియజేశారు. వర్తమాన సమయంలో విలువలతో కూడినవిద్యను కూడా నేటి విద్యా వ్యవస్థలో జోడించినట్లయితే నేడు సమాజంలో జరుగుతున్నటువంటి ఎన్నో రుగ్మతలను మనం రూపుమాపవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జహంగీర్, దూలం రాజేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తే చర్యలు

*దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

అక్రమంగా పీడీఎస్ బియ్యం తరళిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో లింగయ్య ఇంటిలో 9 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉంచారన్నారు. దుగ్గొండి పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేయగా ఇంట్లో నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల బియ్యం ఉన్నాయన్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారన్నారు.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో మహాన్నదానం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కొసవాడలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద చెన్నారావుపేట మండల తెరాస నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహాఅన్నదానాన్ని ఎస్ఐ తోట మహేందర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, కంది వెంకట్‌రెడ్డి, కృష్ణ చైతన్యరెడ్డి, జడ్పికోఆప్షనన సభ్యులు ఎండి.రఫీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్నిధానాల్లో కెల్లా అన్నదానం చాలా గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బాధ్యులు ఎదురబోయిన వీరేంద్రనాథ్, ముక్తీశ్వర్, చెట్లబోయిన విజేందర్, ఎదురబోయిన ప్రసాద్, చిరుతం రాజు, కుసుమ విజేందర్, అడుప అశోక్, అడుప మహేష్, హంస మమేందర్‌రెడ్డి, రొడ్డ అశోక్, తెరాస గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికట్ల సాంబయ్య, నాయకులు, ఎండి.బాషు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినాయకుడికి నిర్మల్ జిల్లా పిపి ప్రత్యేక పూజలు

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*



మండలంలోని వేములకుర్తి గ్రామంలోని యంగ్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామి వినాయకుడికి నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు కోటగిరి పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా లక్ష్మినర్సయ్య

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

ఆర్ఎంపి, పిఎంపి మల్లాపూర్ మండల ఎన్నికలు ఆదివారం జరిగాయి. కాగా మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా వాల్గొండ గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మినర్సయ్య, కార్యదర్శిగా ఇందూరి ప్రభాకర్, కోశాధికారిగా గుండా నరేంధర్, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా నిలుస్తోందని సర్పంచి భూక్య సుజాత అన్నారు. వీర్నపల్లి మండలం బావుసింగ్‌నాయక్‌తండాలో ఆదివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామఅధ్యక్షుడు భూక్య తిరుపతి, నాయకులు రమేష్, లింగమూర్తి, రాజు, రవి, రమావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బస్సు చార్జీలు 10 శాతం తగ్గింపు

*కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:*

బెంగుళూరు, విజయవాడలకు నడిచే గరుడ, రాజధాని బస్సుల్లో శుక్ర, ఆదివారాలు మినహా మిగిలిన రోజుల్లో చార్జీలను 10 శాతం తగ్గించినట్లు కరీంనగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తగ్గింపు ఈ నెలాఖరి వరకు వర్తిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ విజయవాడ మద్య నడిచే అంతరాష్ట్ర సర్వీసుల్లో ఈ రెండు రోజులు మినమా మిగిలిన రోజుల్లో తగ్గింపు వర్తిస్తుందని తెలిపారు. ఆదివారం ఈ తగ్గింపు వర్తించదని, ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దానాలలో మహాధానం అన్నదానం

*దుగ్గొండి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త*



దానాలలో మహాదానం అన్నదానం చాలా గొప్పదని కోరమండల్ అగ్రి సైన్స్ వరంగల్ ఏరియా సేల్స్ అధికారి కూనూరి సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరమండల్ అగ్రిసైన్స్ అధినేత పబ్బతి వెంకటమోహన్ జ్ఞాపకార్థం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానాలు చేయడం చాలా గొప్పదన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మంచి గుణమన్నారు. కాగా మండలంలోని గిర్నిబావి హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు ప్రశాంత్, కొలిపాక సాయి, కొలిపాక రాంప్రసాద్, పిల్లల చిరంజీవి, కొలువుల స్వామి, నాంపెల్లి రాజేష్, కందకట్ల పూర్ణచందర్, కూనూరి నరేష్, హరీష్, అనుముల రాజేష్, అనుముల మల్లారెడ్డి అంజయ్య తదితరులున్నారు

# రాజన్న సేవలో తెలంగాణ ముఖ్య సమాచార కమిషనర్ బుద్ధ మురళి

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని తెలంగాణ ముఖ్య సమాచార కమిషనర్ బుద్ధ మురళి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన సమాచార కమిషనర్ బుద్ధ మురళికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు సాంప్రదాయ స్వాగతం పలికారు. స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని ప్రత్యేక దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు.



## అన్ని వర్గాల అభివృద్ధే సీఎం లక్ష్యం



- జగిత్యాలఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** దేశంలో కుల సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని 14వ వార్డు కొత్తవాడ మున్నూరుకాపు సంఘం భవనాన్ని టియుఎఫ్ఐడిసి నిధులు రూ.15 లక్షలతో నిర్మించగా ఆదివారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్‌లు ప్రారంభించారు.అనంతరం కొత్తవాడ పాఠశాలలో మరుగుదొడ్డ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని,ప్రజల సహకారం అవసరం అని అన్నారు.జగిత్యాల పట్టణంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామని,కుల సంఘాల,కుల వృత్తులు బలోపేతంతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు.కొత్తవాడ ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ,రైతులకు రైతుభీమా,24 గంటల ఉచిత కరెంటు,రుణమాఫీ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టామని,రైతును రాజుగా చేసే దిశగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.జగిత్యాల నలువైపులా రైతుబజార్ లు అబివృద్ధి చేశామని,బీట్ బజార్‌లో 4 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణం జరుగుతుందని చల్‌గల్‌లో పండ్ల మార్కెట్ పూర్తి కావచ్చిందని, దేశానికి తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలలో ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కూతురు పద్మ శేఖర్, శివ కేసరిబాబు,డిఈ రాజేశ్వర్,మున్నూరు కాపు సంఘం సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతనంగా ఆసరా పింఛన్లు మంజూరు

- 758 మంది లబ్దిదారులకు పంపిణీ చేసిన - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని 17వ వార్డులకు చెందిన 758 మంది లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛను కార్డులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల పట్టణం అభివృద్ధి చెందుతున్నదని,రూ.4 కోట్ల 20 లక్షలతో సమీకృత మార్కెట్ నిర్మాణం జరుగుతుందని,రూ.17 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేశామని అన్నారు.వృద్యాప్య సమయంలో ఆసరాగా రూ.2016 పేద మద్య తరగతి ప్రజల ఆసరాకోసమేనని,కరోనా కష్టకాలంలో కూడా ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదని,రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి రూ.1500 చొప్పున వారి ఖాతాల్లో జమచేసి,ఉచిత బియ్యం అందజేసామని గుర్తు చేశారు.జగిత్యాల నడిబొడ్డున మెడికల్ కాలేజి ఏర్పాటు చేసుకొని చుట్టూ ప్రధాన రహదారుల కోసం కెనాల్ పైనా,చుట్టు రూ.10 కోట్ల నిధులు సైతం మంజూరు అయ్యాయని పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు.ఆలయాల,చర్చి,మసీద్‌ల కమ్యూనిటీ హాల్,సంఘం భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని అన్నారు.గతంలో ఆరు వేల స్థంభాలు ఉంటే,ఇప్పుడు 2500 నూతనంగా స్థంభాలు,60 ట్రాన్స్‌ఫార్మర్స్‌లు వేశామని అన్నారు.విద్య,వైద్యంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,కోందరికి పెన్షన్‌లు రాకపోవడం భాదాకరమని అధైర్య పడవద్దని నూతన పెన్షన్ కొరకు కృషి చేస్తామని అన్నారు.నియెజక వర్గ పరిధిలో 12 వేల మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందించామని,52 కు పైగా ప్రభుత్వ విభాగాలతో నూతన కలెక్టర్ సముదాయాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరలో ప్రారంభిస్తారని అన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,మంచి మనసున్న వ్యక్తి మన కెసిఆర్ అని అన్నారు.బతుకమ్మ,రంజాన్,క్రిస్మస్ పండుగ సందర్బంగా చీరల పంపిణీ చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ రాజేశ్వర్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఎమ్ఐఎమ్ అధ్యక్షులు నదేమ్,స్థానిక కౌన్సిలర్స్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తికి బీసీ సంక్షేమ సంఘం సన్మానం





**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాల్‌ను బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాయితోజు బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు పెంట శ్రీనివాస్, పాలోజు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో:** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచమల్లు రాజు, దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులై కరీంనగర్ వచ్చిన ఇవి వేణుగోపాల్‌ను వారి స్వగృహంలో కలిసి సన్మానించారు. బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్, రాష్ట్ర కార్యదర్శి రాగి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుఉలు మంతెన కిరణ్, బిసి విధ్యార్ధి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్‌చారి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, మిడిదొడ్డి నవీన్ కుమార్, మెరుగు పర్శరాం తదితరులున్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, ఆదర్శ గురువు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంధర్భంగా రాష్ట్ర ప్రజలకు, గురువులకు రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ భవిత తరగతి గదిలో నిర్మాణమవుతుందని నమ్మే ముఖ్యమంత్రి కెసిఆర్, విద్యకు అత్యదిక ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే అత్యధికంగా కేవలం బిసి సంక్షేమ శాఖ ద్వారానే నాణ్యమైన 310 గురుకులాలను నిర్వహిస్తూ 1,65,000 మందికి పైగా తెలంగాణ విధ్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే దానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా ఉత్తమ టీచర్ పురస్కారాలు అందుకుంటున్న గురువులకు అభినందనలు తెలియజేశారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో సెప్టెంబర్ 5న రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించి సహకరించాలని కోరారు.

## రెండు డివిజన్‌లలో అంగన్‌వాడీ సెంటర్లు మంజూరు చేయండి

మొదటి పేజీ తరువాయి



ఆదివారం హైదరాబాద్‌లో మంత్రిని ఎమ్మెల్యే కలిశారు. రామగుండం నియోజక వర్గం మొత్తం 205 అంగన్‌వాడీ సెంటర్‌లున్నాయని, రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 4, 17 డివిజన్‌లో అంగన్‌వాడీ సెంటర్లు లేవని, వెంటనే మంజూరు చేయాలని అన్నారు.

## జిల్లా ఉత్తమ హిందీ పండిట్‌గా ఎండి సమివుల్లా ఖాన్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రామగుండం జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఎండి సమివుల్లా ఖాన్ జిల్లా ఉత్తమ హిందీ పండిట్‌గా అవార్డు దక్కింది. హిందీ బాష జాతీయ బాషను విధ్యార్థులకు సరళంగా అర్దమయ్యేలా రీతిలో బోధన , హిందీ బాష రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులకు శిక్షణతో పాటు హిందీ బాష పట్ల అభిరుచి కలిగించే మెలకువలు నేర్పించారు. వృత్తిపట్ల నిబద్దత సేవకు గాను ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.అరుణ, పిఆర్‌టియూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దాసరి రఘు, అన్నం శ్రీనివాస్, లక్ష్మణ్, అన్నపూర్ణ, సుభాషిణి, విజయ, శ్రీదేవిలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్ మోదటి సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్స్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జూనియర్ కళాశాలలు ఒకేషనల్, సైన్స్, ఆర్ట్స్‌లలో 2022-23 విద్యా సంవత్సరానికి మిగిలిన కళాశాలలో బాలికలు 224, బాలురు 335 అడ్మిషన్ల కోసం 10వ తరగతి పాసైన ఎస్సీ బాలిబాలికలు ఈ నెల 7 స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు టిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల తెలిపారు. విద్యార్థులు అన్ని ఒరిజినల్స్ సర్టిఫికేట్లతో ఈ నెల 7న ఉదయం 10గంటల లోపు చింతకుంట కరీంనగర్ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో హాజరు కావాలని సూచించారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల గడువు పెంపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం కరీంనగర్, బిసి స్టడి సెంటర్ పెద్దపల్లిలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు సెప్టెంబర్ 9 వరకు గడువు పెంచడం జరిగిందని, బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్ 3, 4, డిఎస్సీ గురుకులం టీచర్ ఉద్యోగాల పోటీ పరీక్షల ఉచిత శిక్షణ ప్రవేశానికి గడువును సెప్టెంబర్ 9 వరకు పెంచారని, బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.